The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

1033

హైదరాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ అంగీరస నామ సం॥ర జ్యేష్ఠ శు॥ ౧౨ బుధవారము 15-6-32 { సంచిక ౧౨

ఉస్మానియా వైద్యశాల

సర్వారెడ్డిగారు గోలకొండలో వ్రాసిన వ్యాసములో విశేషభాగము అవశ్యమైన వార్తగ [illegible] నందువలన [illegible] విషయములను మా పాఠకులకు తెలియుటకై [illegible]చున్నాము.

1 వార్డులను [illegible] సారమునకు మా [illegible] సర్జనులు దవాఖాన తనిఖీ చేయుచుందురు. (సోమ, బుధ, శనివారములందు Hospital యొక్క ప్రతివార్డులో తనిఖీ చేసి మాయిచ్చెదరు. దవాఖానయొక్క Inpatient ward out-patient ward అంతయు తనిఖీ చేసి వారి ఆఫీసులో కూర్చుండి కొన్ని ముఖ్యమైన అంశములు తీర్పుటయు ఆఫీసు పని చేయుచుందురు. Superintendant [illegible] దవాఖానాకు వచ్చి ward తనిఖీ చేయును అన్నమాట.

2. దవాఖానా దాత్రిలగు Nurses [illegible] మిక్కిలి ఓర్పుయున్నదని సర్వారెడ్డి చెప్పవచ్చును. వారందరును మిక్కిలి అభిలాషతో పనిచేయుచుందురు. ఇంటివారిని రోగి చూపించకమే [illegible] కొట్లాట [illegible] జరిగియుండలేదు. మొదలయిన రోగి [illegible] వలన వదరుచుండిన Nurses బెదరించి యుండవచ్చును. అట్టిది యీ సర్వారెడ్డిగారు [illegible] ఉదాహరణముగా వ్రాయుడు [illegible] చదువరులు [illegible] చింపతగినదే. యితను రోగుల [illegible] చూచెదరని Menials వ్రాయుండినారు యిదిసరిగాదు. రోగులు రోగబాధచే గాని [illegible] ఆహారాదులు తినిపించవలె యున్న వారి దగ్గర చేరి, వారి కొన్ని విధములచే [illegible] వారిని [illegible], ఒకరోగి [illegible] చాలకాలము [illegible] వ్రాయుచుండిరి. ఒకవేళ Nurses [illegible] దవాఖానా [illegible]

[illegible] ఒక రోగికి హెచ్చైన operation అయి యుండవచ్చును. అందులకు నోటిద్వారా నీరు త్రాగించకూడదని డాక్టరుగారి [illegible] వ్యతిరేకము [illegible]

3. యితను చిన్నడాక్టర్లు మిక్కిలి అనారోగ్యుల [illegible] బుద్ధిమాంద్యము [illegible] వ్రాసిరి. వీరు ఒక వార్డులో మంచము మీదయుండి [illegible] చిన్నడాక్టర్ల బుద్ధిమాంద్యమును యెట్లు గ్రహించగలిగిరో [illegible]. వారుండిన వార్డులో పెద్దడాక్టరుగారు [illegible] చూచి యిచ్చిన ఆజ్ఞానుసారము [illegible] చిన్న డాక్టరు [illegible] చేయవలయును. యితను వీరువార్డుల సంగతి వారికి తెలియకనే [illegible] చిరి. [illegible] తలపని.

4. కొందరు ఆస్పత్రి [illegible] నిబంధనలు [illegible] వాసస్థానములకు [illegible] తీసుకొనుట సహజ [illegible] శ్రద్ధ చేయుడను [illegible] రమనది [illegible] రు వారు చేయు ఆపరేషన్ Operation numbers సంఖ్యయే ముఖ్యసాక్ష్యము. గొప్ప Operations పెట్టెలో చేయుదురు. మిగిలిన చిన్నవి వార్డులో చేయుదురు. తనువార్డులకు [illegible] కారణములు తెలియకపోవుట బుద్ధిలోపమని చెప్పవచ్చును. ఒక రోగికి యితరులకు [illegible] ధనము [illegible] అ రోగికి [illegible] అపరేషను చేయవలసి [illegible] రోగి [illegible] పోవలసి [illegible] వార్డులో [illegible] Beds నిండిన యింకొక వార్డుకు [illegible].

ఇతను చాలా రోగులు రోగముతోనే బహు రోగములలో [illegible] యితరులను [illegible] చేసి సర్టిఫికేట్లు [illegible] వచ్చియుండిన వారిని సహజముగా నిరాకరించి యుండవచ్చును. [illegible] సర్కారి నౌకరులలో [illegible] టపంచేయుచుండురో [illegible] జ్ఞానపత్రము (Requisition letter), లేనందున (Certificate) యివ్వలేక [illegible] వచ్చును కొందరు ఒకదినము Casual leave)

హైదరాబాదు వాస్తవ్యులకు సంతోషవార్తలు

గొప్ప [illegible] అతీంద్రియజ్ఞాని

మహమ్మద్ బే

అను వారిని [illegible] చూడదగు సంతోషవార్త. వీరు [illegible] ప్రజల [illegible] ఫలితములను సరిగాచెప్పి [illegible] ఆశ్చర్యపరచిరి. [illegible]

సికింద్రాబాదు, పర్షియన్ హోటల్‌లో నున్నారు

కొద్దికాలము మాత్రము [illegible]

[illegible] స్త్రీలకు విద్యార్థులకు [illegible] ప్రశ్నలు [illegible] చూడకనే వాటికి జవాబులివ్వబడును.

వారి శక్తివలన [illegible] జీవితమునకుండు కష్టములు తొలగింపబడును.

[illegible] అతిప్రఖ్యాతులు, [illegible] 3 ప్రశ్నలను వ్రాసి తన వయస్సును తెలుపుచూ [illegible] ప్రశ్నలకు జవాబు [illegible] యీ పత్రికాఫీసుకు [illegible] పంపబడును.

తీసుకొని తమనవుకరి స్థానమువిడిచి యిచ్చట హైద్రాబాదులో అవలీలగా (Certificate) సంపాదించగలమని వచ్చిన భ్రాంతి పురుషులకు (Certificate) యివ్వకుండ యుండవచ్చును. మన రెడ్డిగారు యింకను నౌకరిలో ప్రవేశించి దానిలో మర్మములు తెలుసుకొనలేదు గనుక యీరీతి వ్రాయించిరి.

రోగులు అందరు బాగుఅయినన్ను పంపబడుచున్నారు. కొందరు రోగులు గ్రామములనుండి వచ్చినవారిని విచారించి వారు పోవునప్పుడు వారికై పోవుటకు బండికర్చులకై రూపాయలుయిచ్చి పంపుచున్నారు. వారిచేతికి రూపాయలు యిచ్చి కర్చు పెట్టెదరని గ్రహించి వారు మొదలు (Hospital లో చేరునప్పుడు యిచ్చిన అడ్రసు సరిగా చూచి వారిని మోటరులో కూర్చుండబెట్టి స్టేషనుకు పంపి స్టేషనులో టికెటు తీసియిచ్చి వారికర్చులకై తగినంత సొమ్మునిచ్చి పంపుచున్నారు. రైలుమార్గము లేనివారలకు [illegible] అడిగినంత కర్చులుయిచ్చి పంపుచున్నారు. కొన్ని దీర్ఘరోగములు (Incurable diseases)గలవారిని Isolation Hospital or Suburbion Dispensaries కు Motor ambulance లో పంపుచున్నారు. యింకను కొందరు స్వగ్రామమునకు రోగము బాగు యివ్వకుండ స్థితిమంతులుగా వుండినవారిని Out Patient లో చేర్చి ఔషధము తీసుకొని పోవుటకు పంపివేయుచున్నారు. ఇట్టివారలకు Previous notice యివ్వవలసినపనిలేదు. యీ స్థలము రోగిక Hospital గాని బీదవారికి Poor House కాదు. ఇట్లుండ మన రెడ్డిగారు యెవరికో రెండు రూపాయలు యెందుకై దానము చేసిరో తెలియదు అతడు పాత్రమెరిగి దానముచేయలేదు. వార్డులో ప్రతియొక్కరు స్నానముచేయుటకు తగు అనుకూలములున్నవి. మంచము మీదనుండి లేచుటకు వీలులేకున్నవారలను తడిగుడ్డతో తుడిచివేయుదురు. Sponging యిట్టిది గ్రహించినవారు లేవలేనివారు స్నానము చేయుటలేదని పొరబడుచున్నారు.

ఇక భోజనము విషయము వ్రాయ నవసరములేదు. యేయేరోగికి యెంతభోజనము యేభోజనము నివ్వవలయునో డాక్టర్లు గ్రహించి వేరే యిచ్చుచున్నారు. ఒక మధుమేహరోగి రొట్టెలను మాంసమును పెట్టుమని ప్రార్థించుపడిన వారి యిష్టప్రకారము యిచ్చిన తిని ప్రాణాంతకము కాదగును. ఒక ఆపరేషన్ చేసినరోగి కడుపాకలేసిన (ప్ర)లకాంక్షించగా చూచి ఒకనిద్దరి యీరోగి అన్నము పెట్టమనును వారియిష్టప్రకారము వర్తించినవారికి నష్టములుగలుగును. యిందులకై యెవరెవరికి యేపదార్థము నియ్యవలెనో నిచ్చుచున్నారు. బయటి భోజనము లోపటికి రానిచ్చిన వారియిష్టానుసారము భుజించి రోగమధికము చేసికొందురు. దుస్తులు అందరికిని అనుకూలమయినది హిందువులయిన వారికి కుడుతాలు Jackets మహమ్మదీయ యితర జాతులకు లాగులు కుడుతాలు యిచ్చియున్నారు. యింకను ఒకటోపి యున్నది యీటోపి బాగుండదని వ్రాయించినారు యీటోపి ద్రాక్షతలలు (Crapes Heads) వున్నవారికి వికారముగుపించును. గ్రామాంతరస్థానములోంచి వచ్చినను యెన్ని దుస్తులు డినను యింకా టోపి గానుచుందురు అట్టిటోపి మనవారికి వికారముగా నున్నది.

యికను ఆడువారికి ఒక లంగా ఒకజాకెటు నిచ్చుచున్నారు. కావలసినవారికి ఒక గావని నిచ్చుచున్నారు. [illegible]దులో (Half Naked dress)యే దియని తెలియదు. స్థితిగలిగిన వారు వారి యింటిలో గుడ్డలు తెచ్చుకొని వాడుకొనుచున్నారు యిట్లా పేదవారలకు [illegible] సమయమున గుడ్డలుండిన వారలకు [illegible] వలయును గుడ్డలు మార్చినదే (Sterlyze)చేయుటకై [illegible] వుపకరించి తయారుగా నుంచుదురు. వారి యిండ్లనుండి తెచ్చినబట్టలు (Sterlyze చేసి [illegible] నంటివల్ల కొన్నిచర్మవ్యాధులు సంభవించి యితరరోగులకు గూడ వ్యాపించుట సహజము. వార్డుబాయి (Ward boy)కి లంచమివ్వకుండ ఆజ్ఞయైయున్నది వానికి [illegible] నందువల్ల వాడు లంచము తీసుకొనుచున్నాడని గ్రహించకూడదు [illegible] ఒక వార్డుబాయి రాలేదన్నమాట నిజమయి వుండవచ్చును వానికి అదినమేదియో యవసరమై రాకుండవచ్చును అట్లు రాకపోయిన వేరే వార్డుబాయి కో పనిచేసుకొని పనిచెల్ల దీయుచున్నారు. (x-Ray dept)లోచిన్న డాక్టరును [illegible] మన [illegible] గంటలనుండియు [illegible] గంటల వరకు ఒకేవిధము కష్టించుచున్నారు. అదియునుగాక అక్కడ విద్యుచ్ఛక్తి యంత్రములుండుటవల్ల యెవరయిన అజాగ్రతగా వెళ్లవద్దని చెప్ప లోపటికివెళ్లిన కోపపడి యుండవచ్చును.

ముచ్చట్లపై చోపేటికలు

కాకతీయ ముచ్చట్లు అను శీర్షికతో నొక విమర్శకుడు గొప్పగా బయలుదేరినాడు.

"ఘటం భింద్యాత్ పటం ఛింద్యాత్
కుర్యాద్వా గార్దభస్వనం
యేన కేనాప్యుపాయేన
నరోయాత్యే గౌరవం"

అన్నట్లు గోలకొండ, సమదర్శినీ సంపాదకులపై కొంత యద్దాదిద్ద విమర్శనచేసి ఆత్మతృప్తిబొందినాడు. "సభావిశేషములు కొంత వింతగానున్నవి" అని గోలకొండ పత్రిక వ్రాయగా అది యెట్లో గోలకొండ సంపాదకులకే తెలియవలయును' అని వ్రాసినాడు. [illegible] తెలియకున్న యూరకుండుట మేలుగానుండెడిది. [illegible] నూపించబడినది. [illegible] మున్నాపతను ముపన్యాసమును పర్యాలోచించక యెవ్వరికి [illegible] కుంటుట [illegible]. తెనుగులో మాట్లాడక నేడే యింగ్లీషు భాషలో లిలివచ్చినారో యన్నట్లు యింగ్లీషులో స్వచ్ఛముగు ఉచ్చారణతో, మాట్లాడినచ్చిన ఆంధ్రప్రముఖుల కేమియు తెలియకుండ చేయుట రెండవవింత. కాకతీయుల "ముచ్చట్లు" హెచ్చుగా చెప్పక సమదర్శినీ సంపాదకులు సెలవిచ్చినట్లు "ఆస్ట్రేలియా నివేదిక" ను చదువుట మూడవవింత. అట్టి విషయమును సమర్థించు నీ విపరీత విమర్శనపు నీ వ్రాతలు నాల్గవవింత. ప్రతాపరెడ్డిగారు తమ యుపన్యాసమునకు కావలసినంత శ్రమతీసికొని రహస్యము గమనించుటయైదవవింత. కృష్ణమూర్తిగారు కొత్తగా పరిశీలించి విషయము యొక్కటికూడ చెప్పలేనివారైనను నుపన్యసించుట ఆరవవింత. అన్నియు వింతలే, ముగ్గురు అధ్యక్షుల యుపన్యాసములను విమర్శకులు గారు యికిల భక్తితో చదివి వాని మరభిమానము గాక, పాక్షిక బుద్ధిగాని చొరనీయక పర్యాలోచించకుందురని కోరుచున్నాను.

ఇట్లు
"చారిత్రకుడు"



స్త్రీఖైదీల యనుభవము

మీరాబెన్‌గారి ప్రకటన

నేరములుచేసిన స్త్రీలకు చెరసాలలో గలుగుచున్న అనుభవమునుగూర్చి నా యభిప్రాయమును తెలుపవలెనని నేను యీనెల 17 వ తేది మంగళవారమునాడు చెరసాలనుండి విడుదలచేయబడి వచ్చినప్పటినుండియును నన్ను చాలమంది అడుగుచున్నారు. అని ఫ్రీప్రెస్ జర్నలువార్తగా ఆంధ్రపత్రిక ప్రకటించెను.

ఇపుడు రాజకీయ నేరములకు సత్యాగ్రహము శిక్షింపబడుచున్న స్త్రీలలో మిక్కిలి హెచ్చుమందికి (సి) క్లాసే యియ్యబడుచున్నది. అతిఘోరకృత్యములను చేసినందులకు శిక్షింపబడిన స్త్రీలను సత్యాగ్రహఖైదీలగు స్త్రీలను ఒక్కరీతినే చూచుచున్నారు. పైగా సత్యాగ్రహఖైదీలగు స్త్రీలను మరికొంత హెచ్చుగా బాధించుచుందురు

ఆర్థరురోడు జయిలులో మొదటి రెండునెలల వరకును నన్నును మరి ౩౦-౪౦ మంది (సి) క్లా[సు] సత్యాగ్రహ స్త్రీ ఖయిదీలను ఒక పెరటిలో యుంచిరి. అందువలన వారి స్థితిగతులను సరిగా తెలుసుకొన గలిగితిని.

నాకు (ఏ) క్లాసు యిచ్చిరిగాని ఆ చెరసాలలో (ఏ) క్లాసు స్త్రీలకు ప్రత్యేకపు యేర్పాటు గాన నన్నుగూడ (సి) క్లాసువారివద్దనే యుంచిరి మొదటిరోజు రాత్రి మమ్ములనందరిని ఒక బారకులో పెట్టి తాళము వేసిరి. అచట యజమానురాలుగానుండు స్త్రీ వారిని చాల అవమానపరుచుచుండును అందులకు వారు చాల భయపడుచుందురని ఆరాత్రియే నేను వారివలన గ్రహింపగలిగితిని.

మరునాడు నన్ను చేరువనున్న ఒకగదిలోనికి మార్చిరి. దానిని వైద్యశాలయని చెప్పెదరు. రాత్రివేళ ఆగదిలోకి గాలి బొత్తిగా రాదు. గాన వసారాలో పండుకొనుటకు నాకు వారు అనుమతినిచ్చిరి. ఆ పెరటిలోనే మరియొక మూలనున్న యొక చిన్నగదిని వంటచేసుకొనుటకు నాకిచ్చిరి. అచట నేను వంటచేసుకొనుచుంటిని. మరుగుదొడ్లును, స్నానముల గదులును, మాకందరికిని సమానమే. అచట యితరనేరములు చేసినవారు ముగ్గురు స్త్రీలుండిరి. వారిచేత సాకీపని మున్నగుపనులను చేయించుచుండిరి.

వారమునకొకసారి బొక్కసును వసారాను కడుగవలెను. అందులకు కావలసిన నీళ్లనన్నిటిని సత్యాగ్రహస్త్రీలె మోసుకొని రావలెను. తక్కిన ఖయిదీలను గూడ యీపనిలో సహాయముగా పంపవలెనని యజమానురాలిని కోరగా ఆమె పూర్తిగా నిరాకరించెను. సత్యాగ్రహఖైదీలు ఊడ్చుట- కడుగుట-కొట్టుట- మున్నగుపనులను చేయవలెను. వారు నిర్ణీతకాలములో దానిని పూర్తి చేయనిచో యజమానురాలు వారిని తిట్టును.

తక్కిన ఖయిదీలు ఉన్ననిన్ని (పూలు) విడదీయవలెను. సూపరింటెండెంటు వెళ్లువరకును వారాపనిని చేయుచుందురుగాని అతడు వెళ్లిపోగానే వారా పనిని మానివేసెదరు. తక్కినవేళలలో వారు పెరడును ఊడ్చుచుందురు. యజమానురాలి(మాత్రమె) కాళ్లు పిసుకుట ఆమెబట్టలను ఉతుకుట మున్నగు ఆమె స్వంతపనులను చేయుచుందురు.

నేను 3 1/2 నెలలచటనుంటిని ఈలోగా లేడీడాక్టరు ఎన్నడును రాలేదు లేడీడాక్టరును పిలిపించవలెనని మేము రెండు మూడు సారులు మెడికలు ఆఫీసరులో చెప్పినను గూడ నతడు తిరస్కరించిరి. ఎంత హెచ్చుగానుండినను జ్వరము మున్నగువాటిచే బాధపడుచున్నవారికి సైతము స్నానమునకును కాపటమునకును వారు వేడినీళ్లనియ్యరు.

సూపరింటెండెంటు ఒక వారములో సమ్మతించును రెండవవారములో మరల తిరస్కరించునని గూడ వారు తెలిపిరి.

నేనున్న పెరడులో మామూలు ఖైదీలే చాలమంది యున్నారు. గాన వారి అనుభవమును గూడ నేను గమనించుచుంటిని. సత్యాగ్రహఖైదీలను బాధించినట్లు తక్కిన ఖైదీలను బాధపెట్టరు కాని యీ ఖయిదీల విజ్ఞానాభివృద్ధి కెట్టి యేర్పాటులును లేవు. వారికి తిండిపెట్టి తేలికగా నుండునట్టి పనిని నియమించెదరు. 20 ఏండ్ల వయసుగల యొక యువతి హత్యచేసినందులకు ఆమెకు 20 ఏండ్లు శిక్ష వేయబడెను. ఆయువతినే యీ పెరడులో వార్డరెసుగా నియమించిరి. ఆమెకు చదువుచెప్పుటలేదు. నీతివిషయములనుగూడ బోధించుటలేదు.

స్త్రీలను రాత్రివేళగూడ ఒక చెరసాలనుండి మరియొక చెరసాలకు మార్చుచుందురు. వారితో కనిస్టేబులు మాత్రమే వెళ్లెదరు గాని యజమానురాలును పోలీసు ఆఫీసరులు మున్నగువారెవరును గూడ వెళ్లరు.

వారటుల వెళ్లవలసివచ్చినపుడు బొరుగులు వేలాలు బెల్లము నిచ్చెదరు. లేక జయిలు రొట్టెను ఒక ఉల్లిపాయను యిచ్చెదరు. పప్పు కూరలు మున్నగువాటి నియ్యరు 4 8 లేక 12 నెలల వయసుగల చంటిబిడ్డలున్నను గూడ దారిలో వారికి పాలియ్యరు, రెండురోజులవరకును వారు గమ్యస్థానమును చేరజాలకపోయినను గూడ ఆ పిల్లలకు పాలుదొరకవు. అందువలన చాలమంది పిల్లలకు దారిలోనే జబ్బు చేయుచుండును. పిల్లలతల్లులు నేమి వస్తువులను తెచ్చుకొనగూడదు. జయిలువారు అదనముగా మరియొక బ్లాంకెటు నియ్యరు

ఈ గదిలో నేను మూడు వారములుంటిని. అంతలో ఉష్ణము చాల అధికమైనది. అందువలన నేను వంటచేసుకొనుచున్న చిన్నగదిలోనే ఉండుటకు అనుమతిని కోరితిని. అచట కొంతవరకు చల్లగానుండెను. అచట నాకు సౌఖ్యముగా నుండెను. అచట మామూలు నేరస్థులు ముగ్గురు నాకు చేరువగానుండిరి వారిలో ఒకతె వ్యభిచారిణి. ఇద్దరు దొంగతనము చేసినందులకు శిక్షింపబడిరి. వారుగూడ ఆవసారాలోను పండుకొనుచుండిరి. రాత్రి వారిని లోపలపెట్టి తాళము వేయుటలేదు సత్యాగ్రహఖైదీలను రాత్రి 6గంటలు మొదలు ఉదయము 6 1/2 వరకు లోపల పెట్టి తాళము వేసెదరు. ఆదివారములలోను సెలవు దినములలోను మధ్యాహ్నము 3.30 లేక 3 గంటలకే లోపల పెట్టెదరు.

వీరిని కఠినముగా బాధింపరుగాని. మనసు నొచ్చునట్లు మాటలాడుచుందురు. మొత్తముమీద వారి ఉత్సాహమును పూర్తిగా నడచివేయవలెనను సంకల్పమే ప్రధానముగా కనబడుచున్నది.

ఒక స్త్రీని లోపలకు తీసికొనిరాగానే ఆమె బట్టలను కట్టుకొన్న చీరను తీసికొని ఒక ముతక చీర నిచ్చెదరు ఒక వదులైన ఫ్రాక్కు నిచ్చెదరు. రవికనియ్యరు. పడుకొనుటకు గడ్డిపరుపును ముతక శాలు రగ్గును యిచ్చెదరు. పరుచుకొనుటకు దుప్పటి మున్నగు యేబట్టలనుగూడ నియ్యరు

మూడునెలల కొకసారి ఎవరైన వారికి ఉత్తరము వ్రాయవచ్చును. వీరెవరికైన ఉత్తరము వ్రాయవచ్చునని తెలిపెదరుగాని వాటినైన సరిగా నియ్యరు భోజన సమయములలోను ప్రార్థన సమయములలోను మెట్రను చాల దూషించుచుండును. స్త్రీలు తమడబ్బుతో సబ్బు నూనె మున్నగువాటిని కొనగోరినను వాటిని వారికి సరిగానియ్యరు. మూడునెలల కొకసారి యెవరితోనైన 20 నిముషములసేపు మాటలాడవచ్చును. గాని అపుడు సరిగా మాటలాడనియ్యరు. అప్పుడైన తలుపుల వెలుపలనుండి యినుపకమ్ముల సందునుండి చూచి మాటలాడవలెనే గాని చిన్నబిడ్డలను సైతము లోనికి రానీయరు.

రెండునెలలైన పిమ్మట జయిలు కమిటీవారు మా పెరటిలోనికివచ్చిరి. వీరు మూడు నెలల కొకసారి వచ్చుచుందురు. అపుడే కమలాదేవి ఛటోపాధ్యాయిగారుగూడ మా పెరటిలోనికి(సి) క్లాసు ఖైదీగా వచ్చెను. ఆమెయును నేను కమిటీవారికి కొన్నివిషయములను తెలిపితిమి మరి రెండురోజులకు ఆమెను నన్నును ఆపెరటిలోనుండి మెయినుజయిలులోనున్న మరియొక స్త్రీలవార్డునకు మార్చిరి అచట మమ్ములనిద్దరిని మాత్రమే ఒక బారకులో నుంచిరి. అది చిన్న పెరడు. అచట గాలిలేదు. పైగా 12 1/2 గంటలసేపు నన్నువారు లోపల పెట్టి తాళము వేయుచుండిరి. మేమేమి నేరముచేసితిమని అడుగగా వారేమియును చెప్పలేదు. ఇదియే జయిలుపరిపాలనము అని మీరాబెనుగారు యీ నెల 20 వ తేదీని వ్రాసిరి.

బ్రహ్మచారిణి మీరాబేను

బ్రహ్మచారిణి మీరాబెను శిక్షాకాలముపూర్తియగుటచే మే17 తేదిని జైలునుండివిడుదలగావింపబడినది. ఆమెవిడుదలయైన వెంటనే మహాత్మునిజూచుటకు యర్వాడజైలుకు బయనమయ్యెను. ప్రతిబుధవారమును జైలులో మహాత్ముని నెవరైన నలుగురు మిత్రులు చూచుటకనుజ్ఞయున్నది. మీరాబెను జైలుకు పోకముందు మహాత్మునితో మాటిమాటికి సంభాషించవచ్చుచుండెడిది చిట్టచివరకు జైలునకుబోవునాడుగూడ నీమె మహాత్ముని దర్శించుకొనివచ్చెను. కాని జైలునుండిరాగానే మీరాబాయి యక్కడకు వెళ్ళి నిర్ణీతకాలమునకా మహాద్వారముముందు నిలువబడియున్నను జైలధికారులనుమతి నియలేదు. ఆశ్రమవాసులు జైలుకేగినచ్చినవారుగూడ మహాత్మునిజూచుటకనుజ్ఞ పొందుచుండిరి. కాని మీరాబేనుగారొక్కరివిషయముననే యిట్టివిభేదము చూపబడినది. కారణమును చెప్పుటకుగూడ జైలధికారులు నిరాకరించిరి. బ్రహ్మచారిణి పూనాకు చిన్నబోయిన మొగముతో తిరిగివచ్చెను. ‘‘నన్నిట్లను మానగ్రస్తుల జాబితాలో జేర్చి బాపు నెందుకుచూడనీయలేదో తెలియదు.,, అని యామెవిచారముతో బలికెను. ఈయాన బొంబాయిలోనుండి మరల ఖాదీప్రచారము ప్రారంభించునని చెప్పెను.

దక్కన్ న్యూస్ వార్తాఖండనము

హాకీం గణపతిరావుగారు ముషీరు దక్కన్ పత్రికాధిపతికి ఇట్లు వ్రాసియున్నారు.

"ప్రజలయొక్క అభిప్రాయ భేదము తొలగి నిజముగు వాస్తవ్యము నిశ్చయించుట క్రిందివిషయమును దయచేసి ప్రకటింపగలరు"

నిజస్థితి ఏమనగా ఆగా తీరు ౧౩౪౧ వ నాడు బత్తీగంజులో శ్రీ గోపాలకృష్ణస్వామి దేవాలయమునందలి ఆంజనేయునివిగ్రహము గరుడవిగ్రహము రెండు విరుగగొట్టబడినవి. దీనియొక్క వివరములు, రిపోర్టు కొత్వాలీలో నున్నది. అప్పుడు నేను మీర్ గారికి నాకుజరిగిన సంభాషణలో విగ్రహములు తెప్పించబడుచున్న విషయము నిజస్థితి తెలియు. అనగా అభిప్రాయము ఏహిందువునిపై గాని ఆర్యసమాజికుని పై గాని లేకుండెను. దీనితర్వాత ౩౦ వ తేదిన మధ్యాహ్నమున ఒకవ్యక్తి నావద్దకు వచ్చెను నేను నా వాసమునుండి ... అవి వెంటవచ్చిన దక్కన్ న్యూస్ విలేఖరికి వచ్చినమాటను. నాతో అత్యంత వ్యక్తపరచుచు అతడు నన్ను కొన్ని ప్రశ్నలడిగెను. వాటికి నేనిచ్చిన ప్రత్యుత్తరములు ఆ పత్రికలో ప్రకటించబడినవి. అవియన్నియు కేవలము నిరుపద్రవమైన ... నుండుటవలన నా ఆరోగ్యస్థితి బాగుగా లేకుండెను. నేను బోర్డ్ నా విలేఖరియొక్క ... నముపై ఆధారపడి సంగ్రహము చేసితిని.

నేను విషయములన్ని చెప్పినను "నమస్తే" శబ్దము క్రింద వ్రాయబడిన మనోవేదనను కలిగించుకొన్న శబ్దములుకూడ గ్రహించియుండెను. మరియు ... చదువులకు వీలు లేకుండెను. వారు హిందువులయొక్క మనోవేదనకు కారణములుగా నుండుబూతులుండెను. దానిని బారిస్టర్ బి. ఏ. గారు పండిత మాధవాచార్య మరియు ఇతరప్రముఖులు చూచియున్నారు. దక్కన్ న్యూస్ విలేఖరి వెడలిపోయిన తరువాత సాయంత్రము ప్రచురించబడిన పత్రములు తుడచివేయబడినవి నేను ఆపత్రముల గురించిన విశేషములు విలేఖరితో స్వయముగా చెప్పియుండినను, ఆవిషయమునవిడచి "నమస్తే" శబ్దముపై తప్పుడు అభిప్రాయమును వ్యాపింపజేసియున్నాడు మరియు నా వాక్యములయందు ఎవరో ఒక మూర్ఖపండితునిచే "నమస్తే" శబ్దార్థమును, "కేవలము అన్యులె ఉపయోగించుటకు తెం ..." అనునట్లు సమర్థించ జేయించియున్నాడు. ఇచ్చట అన్యులనగా అన్యసామాజికులు ఈశబ్దార్థము పండితుని అనువాదమో లేక దక్కన్ న్యూస్ విలేఖరి స్వకల్పితమో మేము తెలిసికొనలేదు.

ఈవిలేఖరి శబ్దముయొక్క నిజమగు అర్థమును తెలిసికొనగోరినయెడల "నమస్తే" శబ్దములోను ధార్మికగ్రంథములలోను పలుచోట్ల నున్నట్లును, హిందువులలోని ప్రతిసంఘీయుడు ఈశబ్దమును అతిపవిత్రమైనదిగా నెంచుచుండుటను కనుగొనవచ్చు. ఎంతటి నిమ్నజాతికి జెందిన హిందువైనను కూడ దేవాయములో అవమానపరచుటకైనను విగ్రహముల భిన్నము చేయుటకైనను ఎన్నటికిని ఒప్పుకొను సాహసింపడని నేను ముఖ్యముగా చెప్పగలను. ఆర్యసమాజికులుగూడ విగ్రహముల నభిమానించుటయందును, వానినికాపాడుటయందును ఎంతమాత్రము తక్కువకారు. హిందూస్థానమందున్న అందు హైదరాబాదునందున వారికార్యక్రమమే ఈవిషయమునకు సాక్షి. విగ్రహములను నెత్తురుతో తడుపుటయు, విరుగగొట్టుటయును తప్పక హైందవేతరుని పనియే అయ్యుండవలెను.

ఆంధ్రభాషా పరిశోధకులకు

విజ్ఞప్తి

మహాశయులారా,

ప్రాచీన గ్రంథ సంపాదనార్థము వెనకటివలెనే యీ సంవత్సరము వేసవి సెలవులయందుకల్వకృర్తి తాలూకాయందును నల్లగొండ జిల్లాయందును సంచరించి యీ క్రింది ప్రాచీన గ్రంథములు సంపాదింపగల్గితిని. ఇంకను మరికొన్ని యుత్తమగ్రంథములు చిక్కగలవని నమ్మకముగలదు.

ప్రక్కలనము నాకులభించిన గ్రంథములు

1 వాసవదత్తాపరిణయము.

2 తిమ్మకవి పాటి తారహారముసకు వ్యాఖ్యానము.(అసమగ్రము) ఇంకను కొన్ని శతకములుకూడ లభించినవి. పైన పేర్కొనబడిన గ్రంథములలో తారహారము మల్లారెడ్డిగారు దేవుడుండుయు, కొండవీటి ... కృష్ణాతాలూకా ... గ్రామనుండు బ్రాహ్మణుని యింటియందును లభించినవి.

నా యీ ప్రయాణమునందు సంపాదించిన విశేషములను గ్రంథములను గూర్చిన చర్చయును రాగల సంచికలలో విస్తరించుకొనుదును

మరకు, పాలమూరు, జిల్లాలలో ప్రచారము చేయ నేరుచున్న నాకు ఆంధ్రులు సాయము జేయగలరని యాశించుచు గోలకొండ పత్రిక చిరస్థాయిగా వర్ధిల్లుగాతయని మనస్పూర్తిగ భగవానుని బ్రార్థించుచు చున్నాను.

విద్యార్థి సం॥ తి॥ వె॥ వెంకటనరసాచార్యులు

నోబులుక శాఖాల పండితులు

గుజరాతురాష్ట్రము

పోష్టాఫీసు తగలబెట్టు ప్రయత్నము

అహమ్మదాబాదు జూను 8—

ఖేడీగాము పోష్టాఫీసు భవనమును తగులబెట్టుటకు నేడు ప్రయత్నము జరిగెను ఈ పోష్టాఫీసు నందలి తపాలాపెట్టె కొద్దిరోజుల క్రింద తగులబెట్టబడెనని పాఠకులకు జ్ఞాపకముండును. తపాలా పెట్టెయందలి ఉత్తరాలను తీయుటకు ఒక బంట్రోతు వెళ్లగా పొగ అతనికి కనబడెను ద్వారము దగ్గరను ప్రక్కకిటికీకడను కిరసనాయలులో తడుపబడినగుడ్డలు మండుచుండెను. అతడు పోలీసులకు తెలియజేయగా వారువచ్చి గుడ్డముక్కలను కిరసనాయలు డబ్బాను పట్టుకొనిరి.

ఇండియాలోని రాజకీయఖైదీలను అండమానులకు పంపవలెనన్న సూచన

కొన్ని తరగతుల ఖయిదీలను పంపుటను గూర్చి ఆలోచించుచున్నామని హోరుగారు తెలుపుట

లండన్, జూన్ 8:—

"ఇప్పుడు ఇండియాలో చెరసాలలలో ఖైదీలకు స్థలము చాలకుండ నున్నది గాన సత్యాగ్రహ (పొలిటికలు) ఖయిదీలను అండమాను దీవులకు పంపగూడదా" అని పార్లమెంటు సభలో సర్ ... నొక్సు వోమనుగారు సూచించిరి.

"ఇండియాలోని ఖైదీలలో కొన్ని తరగతుల (క్లాసెసు) వారిని అండమాను దీవులకు పంపుట ను గూర్చి ఆలోచించుచున్నాను అని హోరుగారు తెలిపిరి.

మైసూరులో బాల్యవివాహ నిషేధశాసనము

శాసనము ఆమోదింపబడినది

అనుకూలురు 99, ప్రతికూలురు 77

మైసూరు జూను 8:—

మైసూరు సంస్థానముయొక్క శాసనసభలో పుట్టణ్ణచెట్టిగారు బాల్యవివాహనిషేధ శాసనమును ప్రతిపాదించిరి

14 సం॥రములకు తక్కువ వయస్సుగల బాలికలకు వివాహములు చేయుగూడదని శాసనములో నియమింపబడెను. ఏమైన ప్రత్యేకసందర్భములలో 12 సం॥రముల బాలికకుగూడ వివాహము చేయవలసిన యగత్య మున్నయెడల జిల్లా మేజిస్ట్రేటుయొక్క అనుమతిని పొంది చేయవచ్చునని ఈ శాసనములో అవకాశ మొసంగబడెను గాని గర్భాదానము 14 సం॥ముల పిమ్మటనే జరుగవలెను. బాల్యవివాహములు జరిగిన యెడల కంప్లెయింటుచేసేవారు వివాహము జరిగిన 6 నెలలలోపుగానే కంప్లెయింటు చేయవచ్చునుశారదా చట్టప్రకారము 12 నెలలలోపుగా కంప్లెయింటు చేయవచ్చును.

నేరస్థులకు విధింపదగిన శిక్షలువగైరా వివరము లన్నియును శారదాశాసనములోనున్న రీతిగానే యీశాసనములోగూడ నిబంధింపబడెను.

ఈశాసనమువల్ల సాంఘికాచారములను నిర్బంధముగామార్చుట కూడదనియు, మైసూరులోని స్త్రీలు ఈశాసనమును అమలుపరచుట కిచ్చగించుచున్నారని తలంపవలదనియు అసెంబ్లీ సభ్యురాలగు శ్రీమతి కమలమ్మ దాసప్పగారు చాలతడవు వాదించిరి.

మరొక సభ్యురాలగు శాకమ్మగారు చట్టమును ఆమోదించుచు వాదించిరి, ఇట్టి శాసనముల వల్ల సంఘములోని ఆచారనిర్బంధముల కాఠిన్యము తొలగిపోగలదని ఆమోదించెను.

సాయంకాలము 5-30 గంటల వరకు ... ప్రతివాదములు జరిగెను.

చిట్టచివరకు వోట్లు తీసుకొనబడెను. శాసనమునకు అనుకూలురు 98 మంది యుండగా ప్రతికూలురు 87 మంది మాత్రమే యుండుటవల్లను శాసనము ఆమోదింపబడెను

స్థానికవార్తలు

అలిగడు ముస్లిం విశ్వకళాశాల

గత సంవత్సరము అలిగడు ముస్లిం విశ్వకళాశాలలో నెలకొల్పిన ఫిజిక్సు విద్యయందు పరిశోధన తరగతి నొకటి స్థాపించిరి. ఆ పరిశోధనా ఫలితములను విశ్వకళాశాలవారు యిప్పుడు ప్రచురించిరి. హైదరాబాదు వాస్తవ్యుడగు ఆద్యారావు ఆర్. దేశపాండేగారు ఉత్తీర్ణులైనవారిలో అగ్రగణ్యుడనుట కెంతయు సంతోషదాయకము.

మైసూరులో హైదరాబాదు రాచకుమార్తెలు

జూన్ ౧౩ తేదిన మైసూరులో సర్ మిర్జా ఇస్మాయిల్‌గారు స్వదేశీవస్తుప్రదర్శనమును తెరచిరి. అచ్చటి ప్రేక్షకులలో హైదరాబాదు రాచకుమార్తెలు శ్రీదురె(?)యిమవారుగారును, శ్రీనీలుఫర్ ... రును ముఖ్యులు. దివానుగారు ప్రదర్శనశాల ... పున హైదరాబాదు రాచకుమార్తెలను ఆహ్వా... చిరి.

...ంచుగారు

రివిన్యూశాఖ మంత్రిగారు సర్ చెనివిక్స్ ట్రె(?) న్చగారు యిచ్చటికి యీరోజు వచ్చెదరని తెలియవచ్చినది.

అనాథ విద్యార్థి గృహము

అనాథవిద్యార్థి గృహకార్యదర్శిగారిట్లు తెలుపుచున్నారు ఈ గృహంబున ౭౫ మంది విద్యార్థులున్నారు ఇకముందు చేర్చుకొనువారి సంఖ్యతగ్గియుండును. క్రొత్తసంవత్సరములో ఉస్మానియా విశ్వవిద్యాలయమున, సీనియర్ ఇంటర్ మీడియట్ తరగతిలో చదువుచుండిన వారిలో ముగ్గురు తీర్ణులైరి

ఉస్మానియా మిట్రిక్ లేషన్ పరీక్షకు యిద్దరు పోయి యిద్దరును ... దవతరగతి కృతార్థులైరి. హెచ్. యస్. యల్, సి కి పోయిన ముగ్గురిలో ఒకరుమాత్రం కృతార్థులైరి. తక్కువ తరగతులలో ౧౦౦కి ౯౫ మంది చొప్పున కృతార్థులైరి. ఈ గృహం బీదవిద్యార్థులకు చాలా ఆదర్శనీయకముగనున్నది.

మహబూబ్ కళాశాల

మహబూబ్ కళాశాల వేసవిసెలవులకు తర్వాత యీ నెల ౯ ౧౫ దిన తెరవబడెను.

ఉద్యోగము

ఆబ్కారి శాఖమంత్రియగు ఖుసుచాగారిని యింక ను రెండవ వత్సరములు అదే యుద్యోగమునందుంచుట ... ఫర్మానను మ॥ ఘ॥ నిజాం ప్రభుప్రవా...పిరి

మేధాశక్తిగల మోసగాడు

ఒక మోసగాడొక వర్తకునివద్ద కొనొక గొప్పవర్తకుని గారపాన వచ్చిన మనిషినని చెప్పి మోసగించి రు ౨౫౦ లు తీసుకొనెననియు, ఒక్క ప్రయివేటు బాడిగ మోటారు కారునకు రు. ౬౦౦ ల నష్టము కలిగించెననియు, యితనిపైనున్న నేరములచే మహబూబునగరు పోలీసువారు వెదకుచుండిరనియు తెలియవచ్చినది. ఇతనిని సంస్థాన రక్షకభటులు పట్టుబడిచెసి మహబూబునగరు రక్షకభటులవలన చిస్వర్తింపుజేసిరి.

ఒకవార్త

మహరాజు ౭౦ సంవత్సరములు గలిగినట్టియు దుర్బలశరీరుడుగానున్నట్టియు అక్కా... రామ రావు అను బ్రాహ్మణుడు ... వారములక్రింద అకస్మికముగా మలకపేటనుండి కనుపడకుండపోయినారు. వీరికిపూర్వవ్యాధి ... నల్లమందు తినువలవాటుకలదు. ఎవరికైన వీరిజాడ తెలిసినచో గోలకొండ పత్రికకు వ్రాయ ప్రార్థన.

బాలికల ఉన్నతపాఠశాల

రాజాబహద్దరు కొత్వాలుగారి ఆగమనము

గత శనివారమునాడు ... సయము ౧౦ గంటలవేళ శ్రీరాజా వెంకటరామ రెడ్డి బహద్దరు ఓ. బి ఇ గారు ఈ పాఠశాల ... దర్శించిరి. కమిటీ కార్యదర్శియు, వ్యవహర్త ... శ్రీ వానిని మెట్రిక్యులేషనునుండి క్రిందితరగతుల ... కు అన్నిటిని శ్రీవారికి వివరముగా జూపిరి. శ్రీవారు ప్రతితరగతివివరములను శ్రద్ధతో దెలిసికొనిరి. తరువాత హాలులో నాసీనులైరి. బాలికలను, ఉపాధ్యాయినులును, ప్రధానోపాధ్యాయినిసహా ... సావేశులై యుండిరి.

శ్రీవారు మొదట పాఠశాల చరిత్ర వివరముల దెలిసికొనిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయము వారు దీని నంగీకరింప నిరాకరించుట పూనహాలోని మహిళా విశ్వవిద్యాలయమువారు దీనినంగీకరించుట పాఠశాలలోని ... విధనము మన ఉస్మానియా విశ్వవిద్యాలయమునుకు పద్ధతులననుసరించి విద్యార్థుల మాతృభాషలోనే నేర్పబడుచుండుట మొదలగు సంగతుల తెలుసుకొనిరి గృహనిర్వహణము మున్నగు పుస్తకములను చెప్పుచుండుట తెలిసికొని చాల ఆనందించిరి. తరువాత బాలికలు సంస్కృతాంధ్ర పద్యముల మూలమున ఈశ్వరప్రార్థన సల్పిరి పిమ్మట శ్రీవారినిగూడ ప్రధానోపాధ్యాయులగు శ్రీయుత నారాయణరావుగారు ప్రశంసావాక్యములనుడివిరి. కార్యదర్శి పూలహారంబుచే శ్రీవారిని సత్కరించిన తరువాత శ్రీరాజా బహద్దరుగారు బాలికలకు త్వరగా వివాహము చేసి ... వలదని మృదుమధురముగా నుపదేశించి వారినాశీర్వదించిరి.

పాఠశాలకొరకు వందరూపాయల విరాళమునొక విద్యావిమణియగు రాణీ ... ర పక్షమున ప్రకటించిరి. పాఠశాలకు సర్వవిధముల తోడ్పడెదనని వాగ్దానమొనర్చిరి. కార్యనిర్వాహకుల సేవాసక్తినికొనియాడిరి. ౧౧ గంటలకు ఈ మనోహర కార్యక్రమము సమాప్తమయ్యెను. ఆంధ్రమహాశయుడగు నీపూజ్యుని రాకను విద్యార్థినులు చాలా సంతోషముతో జ్ఞప్తియందుంచుకొనగలరు

మొదట వాస్తవ్యులగు నొక ఆంధ్ర సోదరుడు కేంద్రసంఘము యొక్కనిధికి రు. ౭౦ల విరాళము గా బంపిరి. బాలికల ఉన్నత పాఠశాలకు ౫ దేశ పటములను ౩ టేబిలులను ౪ కురిచీలను వారము దినములలో పంపెదమని వాగ్దానమొనర్చినారు. అర్థముకూడ యిచ్చినారు ఇంకను కొన్ని పరికరములనంప సంకల్పించినారు. స్త్రీవిద్యాభిమానియు దేశాభిమానియునగు నిట్టి ఆంధ్రసోదరుడు ప్రశంసాపాత్రుడు.

వరవిక్రయం

వరవిక్రయం అను నాటకము ౧౩ నం॥ లో బడిన బాలబాలికలచే ఆదివారం (19–6–32) సాయంత్రం 6–45 గంటలకు రెడ్డి హాస్టల్ నందు రాజాబహదూరు వేంకటరామారెడ్డి కొత్వాలుగారి ఆధిపత్యమున నాటకము జరుపబడును. ఎల్లరు విచ్చేసి బాలబాలికల నాటకరాజమును గాంచి సంతోషించి ప్రోత్సాహింప ప్రార్థితులు.

౨౩౫ సంవత్సరముల వయస్సుగల మనుజుడు

చైనాదేశములో షాంగ్ చువన్ యనుగ్రామమున "విచాంగ్‌యూ" అను ౨౩౫ సంవత్సరముల ప్రాయముగల మనుజుడున్నాడు. అతనివయస్సు ప్రపంచమునకంతటికిని ఆశ్చర్యకరముగా నున్నది, అతడు కడు వృద్ధునివలెనుండక చురుకుదనముగలిగి జాగరూకావస్థయందే యున్నాడు అతనికి మంచిజ్ఞాపకశక్తిగలదు కంటికి అద్దములులేకయే చదువగలడు. ప్రతిదినము ౧౦౦ 'లి' లు నిర్లక్ష్యముగా నడువగలడు "లి" అనగా ౨,౧౧౫ అడుగులు. ఒకటిన్నర శతాబ్దముక్రింద యితడొక మందులంగడిలో ౭౦ సంవత్సరములు పనిచేసి విరమించెను అప్పటినుండి కాలము సులభముగా గడుపుచున్నాడు అతనికి ౨౪ గురు భార్యలును వారివలన ౧౮౦ మంది బిడ్డలును కలిగిరి. ఆబిడ్డలుమధ్య నితనికన్ని సౌకర్యములు లభించుచున్నవి, అతడు ఎక్కువ వ్యయామముకాదు అతనివాంఛలు స్వల్పము పెక్కుమంది వీరి గ్రామమునకు విశేషముగా నుండుటకు వచ్చుచుందురు. ఎక్కువకాలము జీవించుటకు రహస్యమెద్దియని ఎవరైన ప్రశ్నించిన "ఇవి పద్ధతులు అవి నాలుగు గలవు" అనిప్రత్యుత్తరమిత్తురు

జ్యోతిష్యము

3 ప్రశ్నలకు రు ౧–౦–౦

రెండు సంవత్సరముల ఫలితము రు ౨–౦–౦

పూర్తి ఆయుఃఫలితము ,, ౫–౦–౦

లేఖలు ద్వారా ... తెలుసుకొనవలెనన్నవారు ... సరియైన కాలము ... పద్ధతియైన వయస్సు తెలుపవలెను

చిరునామా ... 510-A ... బజారు ... హైదరాబాదు దక్కన్

గోలకొండ పత్రిక
అంగీరస నామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౨
బుధవారము

దేవాలయ ప్రవేశము

మొన్ననే బొంబాయి నగరములో సుప్రసిద్ధులైన హిందూ నాయకులతో పాటి ౧౫౦౦౦ మంది హిందువుల సంతకములు చేసి ఆదిహిందూసోదరులను దేవాలయములోనికి రానియ్య వలసినదని హిందూసంఘమును ప్రార్థించియున్నారు. ప్రపంచమంతయు ముందుకు నడచుచుండ, దినదినము నూతనభావములు జనుల నావరించుచుండ, హిందువులలో కొందఱు మాత్రము రెండువేల యేండ్లకు పూర్వపు పరిస్థితులకు సంబంధించినట్టి శాస్త్రములను మాత్రము పట్టుకొని ప్రాకులాడుచున్నారు. ఈ శాస్త్రములలో శాసించిన సర్వవిషయములను వీరు ఆచరించుకొనజాలరు. అట్లు చేయపోయిన వారు ఒక్క బొట్టయు [illegible] నాటిలో చత్తురనుట తథ్యము. అట్టివారికొరకే యీ బొంబాయి హిందువులు ప్రార్థించియున్నారు.

ప్రపంచములో నెందునులేని యాచారములు హిందువులలో కలవు. మనుష్యుని మనుష్యుడు తాకిన తప్పు, గాలి తగిలిన తప్పు, దృష్టిదోషము పరిహార్యము. కులములు లెండోపతండములు, ఒకరికన్న నొకరు హెచ్చు. ఒకరికన్న నొకరు తక్కువ ఎట్లువారు పుట్టిన పుణ్యముచేతనో దోషముచేతనో యట!

మన వేదాంతము చూతుమా యది యసాధారణ ప్రజ్ఞతో కూడినది. అందరు తత్త్వాలు చెప్పువారే అందరు కర్మవాదులే కాని యాచరణలో మాత్రము యెవరికివారె యమునాతీరె! దేవుడు సర్వసమానుడట! నిరాకార నిరంజనుడట! ఆదిమధ్యాంత రహితుడట! అతనికిని కులములున్నవట! శూద్రుడు పూజించిన "విగ్రహమును బ్రాహ్మణుడు పూజించిన "నిమ్నకృత్స్నవిధియతే" కాని శూద్రుని "చైవశ్వపాకేచ పండితా స్సమదర్శినః" అట ఇక అస్పృశ్యులనబడువారి కథ యేమి! సర్వసముడైన దేవుని సన్నిధానమునకు బోగూడదట! పోయిన దేవునికి మైలకలుగునట! ఎవ్వరుచెప్పిరి? దేవుడు చెప్పలేదు కాని సనాతనులమని నూతన నామకరణము చేసికొనిన కొందరు అనుచున్నారు.

హైదరాబాదు రాష్ట్రములో హిందువులలో శాఖోపశాఖలుగా చీల్చి దుర్బలులనుగా జేయు ప్రయత్నములు జరుగుచున్నవి. ఆదిహిందువులు హిందువులుకారట! భోయీలు? అనుమానమట. ఆదిహిందువులపై కొందరి ముసల్మాను సోదరులకును అకస్మాత్తుగా చచ్చునంతటి గాఢప్రేమ కలిగినది. అది ప్రచార విద్యాసంస్థ బయలుదేరినది.

ఈ సంస్థయొక్క కార్యనిర్వాహక వర్గమందు అనేకులు ముసల్మానులున్నారు, రెహబరె దక్కన్ వారును ఈ మధ్య చెప్పరాని శ్రద్ధ ఆదిహిందువులయందు చూపించుచున్నది. ఆంధ్రసభలు జరిగినప్పుడుగాని ఆంధ్రమహాసభలు జరిగినప్పుడుగాని రహబరులో స్థలము లేకుండెను. ఆదిహిందువులన్నంతనే అంతయు స్థలమే!

దీని భావమేమి తిరుమలేశ!

గస్తీ నిషాన్ ౫౩

మూడు నెలల పరిమితి దాటి

నేటికి ౧౧౩ దినములైనవి.

ఇంకను మూర్ఖాచార పిశాచగ్రస్తులైన యో హిందూ [illegible] నిర్మూలకులారా! మీరు పాటించు అస్పృశ్యతవలన మీకుగాని మీ మతమునకుగాని లాభము కలదా? మీ తేజస్సు నాశనమయినది! మీలో నైకమత్యమున్న మీలో ధైర్యము [illegible] మీ వినాశనమునకు మీరే కారకులు. ఇకనైనను మేల్కొనుడు. ఆదిహిందువులు రాని దేవళములు దేవళములు గావు, ఆదిహిందువులచే పూజింపబడని దేవుళ్లు దేవతలు గారు. ఆదిహిందువులను రక్షించని దేవతలకు శక్తియేమున్న? కావున హిందూ సనాతనులు ఎన్ని కష్టములైన నుండవలెనని కోరిన అస్పృశ్యతను నిర్మూలించుడు. దేవాలయములను అందరికి తెరచివేయుడు.

ఆంధ్ర రాష్ట్రీయ మహాసభా నిరోధనము

ఆంధ్రరాష్ట్రీయ మహాసభా నిరోధనమునకు ఒకవంక పోలీసువారు విశ్వప్రయత్నములు చేయుచుండ, వేరొకవంక కాంగ్రెసువాదులు మహాసభా నిర్వహణమునకు దీక్ష వహించినట్లు కనబడుచుండెను. వివిధ జిల్లాలనుండి ప్రతినిధులు గుంటూరు నగరమునకు పోలీసువారు జాగ్రత్తపడుటకు పూర్వమే వచ్చియుండుటచేత, వారిని కనుగొనుటకు గాని, గుర్తుపట్టుటకు గాని, పోలీసువారికి కష్టమగు కార్యముగనే కనబడెను. అందుచే అనుమానముగల యిండ్లను హోటలులను సోదా చూడవలసివచ్చెను. కాంగ్రెసువారుండుటకు భవనములిచ్చినవారిని నిర్బంధమున నుంపవలసి వచ్చెను. ఖద్దరు దుస్తులు ధరించినవారిని పట్టిచూడవలసివచ్చెను. ఇట్లు చూచుటలో ౧, ౨ తప్పిదములు లేక పొరబాటులుకూడ జరిగెను. ఆంధ్రపత్రికా ప్రత్యేకవిలేఖరియగు గారపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిని యరెస్టుచేసి విడువవలసివచ్చెను. పోలీసుబందోబస్తు విపరీతముగ చేయబడెను అరెస్టులు పదులనుండి నూరులకు ప్రాకులిడెను చివరకు మహాసభ ౭౦ మంది ప్రతినిధులతో ౯ వ తేది ఉదయం డాక్టర్ వెంకటరావుగారి యింటిముందున్న ఖాళీస్థలమున జరుపబడెను.

౯ వ తేదీ చర్యలు

౯ వ తేదీ ఉదయమయిన రాష్ట్రీయమహాసభయొక్క విషయనిర్ణయసంఘసమావేశముకూడెను కొన్ని చిత్తుతీర్మానముల ప్యాసుచేసిరి. సదరు తీర్మానములు ప్రతినిధులందరికి పంచిపెట్టబడెను. ౯ వ తేదీ సాయంత్రమునకు ౧౩౦ మంది అరెస్టు చేయబడిరి. అనంతపురం కర్నూలు జిల్లాలనుండి మాత్రము ప్రతినిధులు రాలేదు.

సభా కార్యక్రమము

మొదట మాడభూషి వెంకటాచారిగారు దైవప్రార్థనము సల్పిన పిమ్మట ఆహ్వానసంఘాధ్యక్షుడగు రామినేని అప్పయ్యచౌదరిగారు శ్రీమతి కమలాదేవిగారిని అధ్యక్షస్థాన మలంకరింపగోరిరి. ఆహ్వాన సంఘాధ్యక్షుని యొక్కయు అధ్యక్షురాలియొక్కయు ఉపన్యాసములు తాత్కాలిక కార్యదర్శియొక్క రిపోర్టుగల ముద్రితపత్రములు ప్రతినిధులకు పంచిపెట్టబడి వానిని చదివినట్లంగీకరింపబడెను. తరువాత విషయ నిర్ణయ సభలో తీర్మానింపబడిన ఆరుచిత్తు తీర్మానములు సభవారి ఆమోదమునకు పాలకోడేటి సూర్యప్రకాశరావుగారిచే నుపపాదింపబడెను. సభామోదము బడసిన పిమ్మట సభ ముగింపబడెను

సభ ప్రాతఃకాలమున జరుగుటచేతను సభజరుగుస్థలమును కాలము ప్రజలకు తెలియక పోవుటవలనను ప్రేక్షకులు కొలదిమంది మాత్రమే వచ్చిరి.

ప్రతినిధుల అరెస్టులు

సభ ముగింపబడిన పిమ్మట అధ్యక్షురాలగు శ్రీమతి వేదాంతం కమలాదేవిగారి నాయకత్వము క్రింద ప్రతినిధు లెల్లరు కోర్టుమీదుగా వందేమాతరం, మహాత్మాజీకి జై యను ధ్వనులతో ఊరేగింపు బయలుదేరిరి. అట్లు వారు కొంతదూరము జరిగిన పిమ్మట పోలీసువారు విచ్చేసి, వారినందరిని అరెస్టుచేసి, స్టేషనుకు గొనిపోయిరి

సభా తీర్మానములు

మహాసభవారు ఆరు తీర్మానములు ప్యాసుచేసిరి. రావెంకటసుబ్బయ్య (నెల్లూరు) బొబ్బా వెంకటశేషయ్య (కొవ్వూరు) స్వామిబాబు, అబ్బాయి పట్నాయక్ (బరంపురం) గార్ల మరణములకు శోక తీర్మానము. సంపూర్ణస్వాతంత్ర్యమే తమ ఆదర్శమని మరియొక తీర్మానము. ఢిల్లీ కాంగ్రెసు తీర్మానముల నామోదించుచు మిగిలిన తీర్మానములు ప్యాసుచేయబడెను. ఈ తీర్మానముల ప్రతులు పట్టణమున పంచినందులకు యిరువది మంది వాలంటీర్లుకూడా అరెస్టుచేయబడిరి మొత్తం అరెస్టులసంఖ్య రెండువందల యెనభయి యని అంచనా వేయబడినది.

హైదరాబాదు రాజకీయత్వము

ఇస్మాయిలు గారు ప్రశంసించుట

హైదరాబాదు [illegible] ప్రశంసించుచు [illegible] మీర్జా ఇస్మాయిలు గారు చెప్పిరి. [illegible] ప్రదర్శనము [illegible] ఇది హైదరాబాదు నగరములో జరిగిన [illegible] ప్రదర్శనము.

హైదరాబాదు [illegible] కలిగించిన విషయము చెప్పుచు, [illegible] సంతోష దాయకమని సర్ మీర్జా ఇస్మాయిల్ గారు చెప్పిరి. [illegible] సర్ మీర్జాగారు చెప్పిరి.

భారతదేశమున విదేశవస్త్ర బహిష్కార ఉద్యమమును సంరక్షింపవలెను ప్రయత్నములు

అండన్, జూలై ౧౦:—

భారతదేశమున విదేశవస్త్ర బహిష్కరణోద్యమము అంతరించుటకై ప్రయత్నములు జరుగుచున్నవని డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రకటించుచున్నది. అండను ఇండియా ఆఫీసు బయటనున్న వ్యక్తులు కొందరు వాణిజ్యశాఖయందున్న వారి ప్రతినిధులతో ఒక సభను గావించుటకు ప్రయత్నించుచున్నారట. ఈవారమున అండనుచేరిన ఎవరో నాయకుడగు భారత శాసన సభ్యుని ప్రకటనము ఈపత్రిక ప్రకటించుచున్నది. ఈతని పేరును తెలుపలేదు.

ఈసభ నిమిత్తము బ్రిటిషు పరిశ్రమల సహాయమును సంపాదించవలెనని హిందువులును మసల్మానులును పార్సీలును యూరపులకు వచ్చి వీరికి శాసనసభ్యుడు తెలుపుచున్నాడు. భారత వర్తకులు తమ చిక్కులను తెలుపుచుండ ప్రకటనమును తయారుచేసి బ్రిటిషు వర్తకులతో చర్చింపదలంచిన విషయములను తయారుచేసిరట. ఈ ప్రకటనమును అండనుకు పంపిరట. త్రోవలో నున్నదట. స్నేహపూర్వకమగు సభ ఏర్పాటునకు వీలగునట్లు దీనిని బ్రిటిషు పత్రికా ప్రముఖులకు అందజేతురట.

స్వదేశీ కరపత్రములను పంచిపెట్టుట నేరముకాదు

ఢిల్లీ కేసులో విడుదల

ఢిల్లీ జూలై ౯:—

“భారతదేశమునందు తయారయిన వస్తువులను ఉపయోగింపవలెనని ప్రబోధించు కరపత్రములను పంచిపెట్టుట నేరముకాదు, పికెటింగు చట్టవిరుద్ధమని పరిగణించుటకు వీలులేదు.” అని అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు తీర్పు చెప్పుచు పెద్దగడియారము వద్ద స్వదేశీ సమితి కరపత్రములను పంచిపెట్టినందులకు అరెస్టు చేయబడిన శ్రీమతి జైరాం శ్రీమతి సత్యవతిగారలను విడుదలచేసెను.

మరాఠీకవి ఉద్యోగమునుండి సస్పెండు చేయబడుట

రాజకీయ నేరస్థులను పొగడినందులకు

నాగపురము జూలై ౯ —

పూనా ప్రకటనలో ౬ గురు రాజకీయ నేరస్థులను పొగడుచు ఒక మరాఠీ పద్యము వ్రాసినందులకు కవియు, నాగపూరు విశ్వ విద్యాలయ సెనేటు సభ్యుడును, ప్రావిన్షియల్ ఎడ్యుకేషనల్ సర్వీసులో ఉద్యోగియుడును నగు యస్. కే బీవారుగారు, ప్రభుత్వ పాఠశాలయగు పట్వర్థన్ హైస్కూలు ప్రధానోపాధ్యాయ పదవినుండి సస్పెండు చేయబడెను.

పండిత జవహరలాలు నెహ్రూగారిని డేరాడూనుకు మార్చుట

శ్రీయుత గోవింద వల్లభపంతులుగారిని గూడ మార్చుట

లక్నో, జూలై ౧౦—

రాయిబెరేలీ చెరసాలలో వ్యాధిగ్రస్తులుగా నున్న పండిత జవహరలాలు నెహ్రూ, గోవింద వల్లభ పంతులుగార్లను వైద్యసంఘమువారు పరీక్షించి వీరి నిద్దరను డేరాడూనుకు పంపవలెనని సూచించినందున వీరిద్దరిని యీనెల ౮ వ తేదిరాత్రి ఒక చిన్న స్టేషనుకు తీసుకొనివెళ్లి అటనుండి రైలులో డేరాడూనుకు తీసికొనివెళ్లిరని తెలిసినది.

శ్రీయుత సుభాష చంద్రబోసుగారి శరీర స్థితి

తుంటిలో నొప్పి యింకను తగ్గకుండుట

కలకత్తా జూలై ౯—

“ నాకు కొద్దిగా జ్వరము వచ్చుచునే యున్నది. తుంటిలో నొప్పి తగ్గలేదు. లైగా మూత్రపిండము కూడ కలిగినది. నేను చెరసాలలోనికి వచ్చిన పిమ్మట నిప్పటివరకు మూడు పౌనుల బరువు తగ్గితిని” అని శ్రీయుత సుభాష చంద్రబోసుగారు యీనెల ౭ వ తేదిన కలకత్తాలో తాను వ్రాసెను.

పోలీసు ఆక్రమణము

సేటు జమనాలాలు బజాజుగారి భవనములు

వారి బంధువులను తరిమివేయుట

వార్ధా, జూలై ౭—

సేటు జమనాలాలు బజాజుగారి నివాసమును ప్రభుత్వమువారు ఆక్రమించిన వివరములు తెలియవచ్చెను.

సి. పి. గజెటు ప్రత్యేక గజెటు ప్రకటన ౧౯౩౦ జూలై ౧ వ తేదియందు నిషేధింపబడిన భవనముల ప్రభుత్వమువారు జూలై ౩ వ తేదీన ప్రాతఃకాలమందు ఆక్రమించిరి. నాగపూరునుండి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు నాలుగురు బస్సుల రిజర్వు పోలీసులతోను యిరువురు సార్జంటులతోను వచ్చిరి. స్థానిక ఉద్యోగులకు గూడ యీవిషయము తెలిసినట్లు లేదు.

ఇచటి సత్యాగ్రహాశ్రమమును మొదట ఆక్రమించిరి. ఇది సబర్మతి ఆశ్రమమునకు శాఖాసంస్థ. ఇచటనున్న జాతీయ పతాకమును లాగివేసిరి. అందున్న వారలు ఎవరును బయటకుపోవ నిరాకరించినందున బలవంతముగ తీసివేయబడిరి. వారికి ౯ వ తేదీన నాలుగునెలల కఠినశిక్ష విధింపబడెను. వీరు లోకపున్నవారు ఎవరు గోడలును తెక్కలు యివ్వనందున భోజనము చేయలేదు. మరియు చేతి వడికి తియ్యనందున స్నానము చేయలేదు.

పోలీసువారాక్రమించిన రెండవస్థలము సేటు జమ్నాలాలు బజాజుగారి బంగాళా. పోలీసువారు వచ్చునప్పటికి బంగాళాలో సేటుగారి ముసలితల్లి, ఇరువురు చెల్లెండ్రు వారిబిడ్డలు నిద్రబోవుచుండిరి. వారిని నిద్రనుండి లేపి, ఐదు నిముసములలో ఇల్లు విడువుమనిరి. వారిలో ౧౩ ఏండ్లబాలుడు బలవంతముగ తరిమివేయబడెను. ఈ భవనము జమ్నాలాలు బజాజుగారి బంగాళా మగువారిదా ఆశ్రమము అని ప్రభుత్వమువారు వ్రాసియుండిరి. ఇది ఎన్నటికిని ఆశ్రమముకాదు. గీ. బహుశ యింటివారిలో యీకేసులు వారి వివాహగృహాలముగుట చేతను, ఊరిలో వారికందరికి ఆశ్చర్యము కలిగెను. తోలివేయబడే వచ్చిన బజాజుగారి సోదరి వదినగార్ల వస్తువులను వగైరా కూడ పోలీసువారు తీసికొనిపోయిరి.

మూడవ స్థలము బజాజుగారి పెద్దతోటయును. దానిని శిక్షరమని ప్రభుత్వమువారు పేరిడిరి. ఇందేమియు శిబిరములగు కనుగొనుటకు దేశాలుగాని లాకలుగాని లేకుండెను. నేరమునకు తగినేమియును దొరకలేదు.

బొంబాయి అల్లరులను గూర్చి ఆగాఖానుగారి మందలింపు

ఈవ్యాజమున రాజకీయ సంస్కరణముల నెంతమాత్రమును నిలిపి వేయగూడదు

అనవసరముగా ఆలస్యము చేయుచుండుటయే బొంబాయి అల్లరులకు ముఖ్యకారణము

ఆగాఖానుగారు ఇంగ్లండును మందలించుట

రాజకీయ సంస్కరణముల నెంతమాత్రమును నిలిపివేయ గూడదు

అండన్, జూలై ౯ —

ఈదిగువ వివరింపబడిన లేఖను ఆగాఖానుగారు అండను టైమ్సు పత్రికకు పంపగా నది ఆపత్రికలో ప్రకటింపబడెను.

“భారతదేశ స్వాతంత్ర్యమునకు ప్రతికూలురగు కన్సర్వేటివులు బొంబాయి అల్లరులను స్వలాభమునకు వినియోగించుకొనుచున్నారు. ఈ వ్యాజమున రాజకీయ సంస్కరణములను నిలిపివేయవలెనని వారు సలహా నిచ్చుచున్నారు. మతకలహములకు రాజకీయములతో నెట్టి సంబంధమును లేదని వీరు తెలుపుచున్నారు. ఇది కేవలము అసత్యము, భావి భారత రాజ్యాంగ స్థితినిగూర్చి బ్రిటను దొరతనమువారు తమ ఉద్దేశమును నిర్ధారణగా తెలుపక పోవుట వలన కలిగిన అస్థిరత్వమే యీ అల్లరులకు మూలకారణము. అల్పసంఖ్యాకుల సమస్యనుగూర్చి బ్రిటను దొరతనమువారు వెంటనే శాశ్వతముగా నొక పరిష్కారము చేయుట ముఖ్యావసరము.” అని ఆగాఖానుగారు ప్రకటించిరి.

వైస్రాయిగారు ఉదకమండలము వచ్చెదరు

ఉదకమండలము జూలై ౯—

ఉదకమండలము మ్యునిసిపాలిటీవారు వైస్రాయి దంపతులకు ఉదకమండలమునకు వచ్చినపుడు స్వాగత మొసంగుటకు తీర్మానము చేసిరి.

వారికి స్వాగత మొసంగుటకై తగిన ఏర్పాట్లు చేయుటకై ఒక కమిటీ ఏర్పాటు చేయబడెను.

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

కారాగార విముక్తినొంది నేడు చెన్నపురి కరుదెంచిరి

ఆంధ్రపత్రికా కార్యాలయ సభ్యుల ఎదురుకోలు.

చెన్న నగరమున జనవరి ౧౯ వ తేదిని ౬ మాసముల కారాగారశిక్ష విధింపబడిన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు వెల్లూరు జైలునందు నిన్నటిదినము ౯ వ తేదివరకును శిక్ష ననుభవించి నేటి ఉదయము ౩-౩౦ గంటలకు విడుదలచేయబడి మోటారులో నేరుగా చెన్నపురి యందలి స్వగృహమగు “శ్రీబాగ్” నకు ఉదయము ౧౧ గంటలకు చేరిరి. మేజస్ట్రేటుగారు విధించిన ఆరుమాసముల శిక్ష ననుసరించి శ్రీ పంతులుగారు జూలై ౧౯ వ తేదివరకు జైలులో నుండవలసియుండి నాల్గునెలల కఠినశిక్ష ననుభవించుచుండగా స్వల్పకారణముల ౧ నెల ౨౨ దినములు శిక్ష తగ్గింపబడినందున ఆ మాసములకు ముందే వారి శిక్షాకాలము పూర్తియైనదని వెలుపలకు విడుదల చేయబడిరి. శ్రీ పంతులుగారు వేలూరు జైలులో చేరిన కొంది దినములకే ఆ జైలుగ్రంథాలయ కార్యనిర్వాహకులుగా నుండిరి. అనంతరము ఏ తరగతి ఖైదీల పాకశాలయందు వంటపనిని నిర్వహించుచు నాయాకాలపు వంటపని నతడు చేయుచుండెను. శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు జైలులో నుండి “భగవద్గీత వ్యాఖ్యానము” ను రచించుచుండెడివారు. ఆ బాపనివారు రచనలో ఆ గ్రంథము యొక్క రచన పూర్తియైనట్లు శ్రీ పంతులుగారు తెలిపిరి.

వేలూరు జైలునందు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారును, శ్రీ రాజగోపాలాచారిగారును, ఇతర నాయకులు ఎల్లరును ఆరోగ్యముగానే యున్నట్లు శ్రీ పంతులుగారు సెలవిచ్చిరి. స్త్రీలు మాత్రము జైలునందు చాలా కష్టముల పొందుచున్నట్లు నుడివిరి.

రాజకీయ పరిస్థితిని గురించియు శ్రీ సత్యమూర్తిగారు జైలునుండి శ్రీ మహాత్మగాంధీగారికి వ్రాసిన ప్రకటన పత్రికలలో ప్రకటింపబడి, తీవ్రముగూర్చియు తమ [illegible] గురించి [illegible] తెలియజేసినదని తెలిపిరి.

మైసూరు స్వదేశీ ప్రదర్శనము

హైదరాబాదు రాజకుటుంబ శ్రీ ప్రారంభోత్సవము సలుపుట

స్వదేశీ అవసరమును గూర్చి ఇస్మాయేలుగారి యుపన్యాసము

మైసూరు జూలై ౧౧ —

నేడు మహారాజ్యగారి పాఠశాలలో ప్రారంభమైనప్పుడు స్వదేశీ పరిశ్రమల ప్రదర్శనమునకు వచ్చిన వారిలో [illegible] దేశపు రాజకుమార్తెలు కలరు. వీరుగాక మైసూరు దివాను సర్ మిర్జా ఇస్మాయేలుగారు, వి. రంగస్వామి అయ్యంగారు, వ్యాసమూర్తి, న్యుగ్గోన్ కమగారు మున్నగు ప్రముఖులు గూడ నుండిరి. సర్ మిర్జా ఇస్మాయేలుగారు ప్రత్యేకముగా కోరినమీదట హైదరాబాదు నవాబు కోడలగు ముసైబు శేకర్ గారు ప్రదర్శనముయొక్క ప్రారంభోత్సవము సలిపెను. వినోదముగు రాజకుమార్తె ప్రదర్శింపబడిన వస్తువుల బాహుళ్యమునకు చాల సంతోషించెను.

దివాన్‌గారి ఉపన్యాసము

మైసూరు దివాను సర్ మిర్జా ఇస్మాయేలుగారు యీక్రింది భావముల వెలిబుచ్చుచు ఉపన్యసించిరి —

ఈ రోజులలో ప్రతిదేశము తనకు కావలసిన వస్తువులను తానే తయారు చేసికొనుటకై తీవ్ర ప్రయత్నము సలుపుచున్నది. ఈ పద్ధతివలన వివిధ దేశములకు ఆదాయము అభివృద్ధియగుటయేగాక పరిశ్రమలు పెరుగుచున్నవి. ప్రజలలో స్వదేశీ భావము వ్యాపించుటకు ప్రభుత్వమువారు చేయగలిగినదంతయు చేయవలెను. మైసూరు ప్రభుత్వమువారు స్వదేశీ వృద్ధిచేయు విషయమై అత్యంత శ్రద్ధవహింప గలదని యు, ప్రతి స్వదేశీ ఉద్యమమును అభివృద్ధి చేయుటకు ముందు ప్రభుత్వము తోడ్పడునని నేను చెప్పగలను. మైసూరులో స్వదేశీ భావము బాగుగా వ్యాపించినది.

"మనుష్యసేవ దైవభక్తి"

మహాత్మ గాంధిగారు, పతకము పొందుట.
గాంధీజీకి అమెరికా దేశస్థుని సన్మానము
(తారక. న్యూయార్కు)

౧౧ వత్సరముల క్రిందట న్యూయార్కు పట్టణములో డాక్టరు జాన్ హేన్సు హోమ్సుగారు ఇప్పుడు ప్రపంచములో గొప్పమనుజుడైన భగవంతుని కారాధనలు చేసెను. ఈకార్యము ప్రపంచచరిత్రలో పేర్కొనబడెను. అప్పటినుండి హోమ్సుగారు గాంధిగారి పద్ధతులను ప్రకృతప్పు హిందూదేశపుని జస్థితిని తెలుపుచూ కొన్ని ఉపన్యాసముల నిచ్చెను గాంధిగారి పద్ధతులు మంచివని అందరిచేతను అంగీకరింపజేసెను.

ఆర్యసమాజపు కార్యదర్శి గారి హత్య

జహాల్పూర్ ౯ జూన్:—

తొమ్మిదవ జూన్ ప్రాతఃకాలముననే ఆర్యసమాజపు కార్యదర్శిగారి గృహములోకి నూదవప్రురుషులెవరో చొరబడివచ్చిరి. కార్యదర్శిగారు పరుగెత్తుచుండిరి. వారు బాకూతో పొడువబడిరి. గాయస్థులై ఆసుపత్రికి తీసుకపోగా అచట వారు మిగుల బాధచేత మరణించిరని

మ॥ ఘ॥ నిజాంస్టేటు రైల్వే

నిజాం రైల్వేవారి రోడ్ మెకానికల్ ట్రాన్సుపోర్టు సర్వీసు జూన్ ౧౫ తేది నుండి ప్రారంభించబడును అని ప్రకటనశాఖవారు తెలిపినారు.

సికింద్రాబాదునుండి మౌలాలీకమాను కు రేటు ఓ యస్ ౦౹౧౹౦. హైదరాబాదునుండి, మలకపేటకు, కాచిగూడకు, నాంపల్లిస్టేషనుకు, ఎప్పుడు బస్సులు వరుగెత్తుచుండును. మలకపేటనుండి, హైదరాబాదు (అఫ్జలుగంజ్) స్టేషనునుండి సికింద్రాబాదు కేటు ౦౹౧౹౦ నిలుచుచోట్లయందు ఎర్రని బోర్డు పలకలు వేయబడియుండును [illegible]

జిల్లాలకుకూడా ౧౫ తేదీ జూన్ నుండి ప్రారంభింపబడును. హైదరాబాదునుండి సరూర్‌నగరుపల్లి మార్గముగా నల్లగొండ పోవును. అచ్చటినుండి భోనగిరికి, కమ్మంమెట్టుకు పోవుటకు బస్సులుకలవు. నరకేట పల్లిలో ఫలహారములు దొరకును. నిజాం స్టేటు రైల్వే పాకెట్టు టైంటేబిలులో కాలనిర్ణయమును, బండ్లరాకపోకలను, బస్సులకు రైల్వేకు గల సంబంధ కాలనిర్ణయమును తెలియగలదు. ఆ కాలనిర్ణయ ప్రకారం ప్రయాణీకులు బస్సులు నిలుచుచోట్లయందుండవలయును

జిల్లాలలోని సర్వీసుకు మైలు ౧ కి ఒకఅణా నల్లగొండ స్టేషనుకుమాత్రం మైలు ౧ కి అర్ధణా ౩ వ తరగతి ప్రయాణికుడు ౧౦ సేర్ల లగేజి తీసుకొని పోవచ్చును. అంతకు ఎక్కువయుండిన యెడల మణుకు ౧ కి ౦౹౮౹౦ లు ఛార్జి తీసుకోబడును. నల్లగొండకు ఉదయం ౮ గంటలకొకటి ౯ గంటలకొకటి రెండు బస్సులు పోవును. తిమరల సాయంత్రమునకు హైదరాబాదు రావచ్చును.

హైదరాబాదు సికింద్రాబాదు మధ్యతిరుగుబస్సులు తపాలాను తెచ్చును.

కాజిపేటనుండి నిజామాబాదునుండి కొలదిదినములలో ప్రారంభింపబడును.

ప్రజల అభిప్రాయమును అప్పటికప్పుడు తెలుపవచ్చును. ప్రజలకనుకూలమగు వసతులకే యేర్పాటు చేసెదరు.

స్నానము చేయరాదు.

ఉస్మాన్ సాగరులో స్నానముగాని, గుడ్డలు ఉతుకడముగాని కూడదని తెలియుచున్నది. అట్లు ఎవరైన అతిక్రమించినయెడల శిక్షింపబడుదురు.

సన్‌లైఫ్ అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా
౧౯౩౧ సంవత్సర నివేదిక

అమలులోనుండు అస్యూరెన్సులు	...	..	రూ. ౮,౩౯,౯౧,౧౫,౨౯౦
చెల్లింపవలసిన క్రొత్తఅస్యూరెన్సులు	.	...	,, ౧,౪౪,౬౪,౦౮,౮౦౭
మొత్తము రివిన్యూ	..	...	,, ౫౯,౬౦,౧౦౮,౯౮౩
మొత్తపు వ్యయము	...		,, ౩౯,౮౪,౭౫,౪౦౮
పాలసీదార్లకు పేమెంటులాభములు (౧౯౩౧)	..	..	,, ౨౫,౧౯,౬౪,౯౪౫
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు లాభములు		..	౧,౬౫,౪౭,౫౨,౬౦౬
అధికము, సంభావ్యత, రిజర్వ	...	...	౫,౭౭,౮౧,౩౬౭
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకుకలసి	..	...	౧,౬౫,౩౯,౧ ,౪౬౦
అసెట్సు (౩౧ డిసెంబరు ౧౯౩౧)		...	౧,౭౧,౧౭౯,౩౦,౨౭
ఫండ్సు	..	...	౧,౬౩,౩౭, ౨౦ ,౪౪౨

"పాలసీదార్లకు లాభములు చెల్లించినవిగాని, నియమించినవిగాని. మొత్తము రు౭,౧౩,౦౯,౪౫౧లు జేరి సంవత్సర మొత్తపు దాయములోని వ్రియమం ౧౦౦కి ౨౦ కంటె హెచ్చని చెప్పవచ్చును. పై సంఖ్యల వలన, యీ నివేదిక చాలా బాగున్నది"

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంటు కావలయును.

అన్ని వివరములకు:—

ఎ. కె. హారన్
చీఫు ఏజంటు 2095 సుబ్రిక్ స్ట్రీటు సికింద్రాబాదు

[illegible]

తప్పి ప్రక్కబండిలో వడుట

దేశీయవార్తల అగ్నిప్రమాదము

ఫరిదుబ్బాదు [illegible]

జిల్లా మేజిస్ట్రేటు రాయబహద్దూరు చౌధరి దరియాసింగుగారు, పోలీసు సూపరింటెండెంటు ఖాన్‌బహాదరు రహిమానుగార్లు నిన్నరాత్రి రైలులో ఫరిదుబ్బాదునకు పోవుచుండగ రాజబారిస్టేషనువద్ద, రాత్రి ౧గం॥ రైలు బయలుదేరుసమయమున ఎవరో బాంబువేసిరి. అది తప్పి ప్రక్కనున్న ఖాళీపెట్టెపైబడి కిటికీతలుపులు బద్దలుచేసెను. బాంబు వేసినవాడు దొరకలేదు

బెజవాడ
ఆంధ్రరాష్ట్ర 3 నియంత అరెస్టు విడుదల

(ప్రత్యేక విలేఖరి)

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కమిటీ 3 వ నియంత మహమ్మదు హబిబుల్లా సాహెబుగారు గుంటూరులో జరుగు ఆంధ్రరాష్ట్రీయకాన్ఫరెన్సుకు వెళ్లుటకుగాను యీనెల ౪ వ తేదీ ఉదయం బయలుదేరి స్టేషనుకు రాగా ఒక హెడ్డుకానిస్టేబిలు వచ్చి అరెస్టు చేసితిమని తిరిగి బెజవాడ టవున్ పోలీసుస్టేషనుకు తీసుకవెళ్లి ఆరోజు అక్కడవుంచి తెల్లవారి వదలివేసిరి.

పికెటింగు

గురవనేని గోపాలకృష్ణయ్య చలసాని నారాయణమూర్తిగార్లు నిన్నసాయంత్రం పికెటింగు చేయుచుండగా పోలీసువారి లాటీలకు గురియైరి. దెబ్బలు తగిలినవారు వీవిల్సు ఆసుపత్రియందు చికిత్స పొందుచున్నారు.

దేవినేని తాతయ్య మూల్పూరి లక్ష్మీనారాయణగార్లు విదేశవస్త్ర దుకాణములవద్ద పికెటింగు చేయుచుండగా పోలీసువారువచ్చి అరెస్టుచేసి తీసుకపోయి కృష్ణవద్దకు రొప్పసెట్టి రాత్రికి వదలివేసిరి.

అరెస్టులు

సుంకర సుబ్బారావు, పొన్నలూరు రాధాకృష్ణమూర్తిగార్లను అరెస్టుచేసి బెజవాడ సబుజైలులో నుంచిరి.

నిన్నరాత్రి ౧౦ గంటలకు మయినేని వెంకటసుబ్బయ్యగారిని అరెస్టుచేసి తీసుకుపోయి యీరోజు సబుజైలుకు పంపిరి.

చెరసాలలలో రాజకీయఖైదీలస్థితినిగూర్చి విచారణ చేయుట

పండితి మదనమోహన మాలవ్యాగారొక సంఘమును నియమించుట

సంయుక్త రాష్ట్రములలోని చెరసాలలలోనున్న రాజకీయఖైదీలకు చాల యిబ్బందులనుగలుగజేయుచున్నారని తెలియబడుచుండుటచే దీనిని గూర్చి విచారణ చేయుటకు అలహాబాదు అడ్వకేటు డాక్టరు కైలాసనాథకాట్జుగారి అధ్యక్షతక్రింద 11 మంది ప్రముఖులను పండిత మాలవ్యాగారొక సంఘముగా నియమించిరి ఈ 11 మందిలోను 9 మంది హిందువులును యిద్దరు మహమ్మదీయులును కలరు. వీరందరును అడ్వకేటులే

పల్లెటూరి ప్రజల నివేదనము

మిర్యాల

(ఒక విలేఖరి)

శుక్రవేడు పద్మశాలీయులపై గ్రామోద్యోగుల పక్షపాతము విప్రుల కక్ష

మిర్యాల తేది [illegible] —

[illegible] మహబూబాబాదు తాలూకాలో చేరిన శుక్రవేడు [illegible] తాలూకాలో చేరిన మిర్యాల వాగిరు గ్రామములలో కూడా పదితర గ్రామములు [illegible] ప్రకారము సదాచారముల [illegible] కాని ఖుసూరు యీపై రెండు గ్రామములలో [illegible] శుక్రవేడులో [illegible] ప్రస్తుతం విప్రులకు [illegible] [illegible]

తీదేడు వరపు వెంకటంపేట

శ్రీరామ లింగేశ్వర గ్రంథాలయ దుస్థితి

(ఒక విలేఖరి)

(౧) అయ్యా నేను కొన్ని కారణములచేత నేను మా గ్రామమును వచ్చితిని. ఇచ్చట గ్రంథాలయ మున్నదని విని చూడవలయునన్న కుతూహలము పొందియుంటిని. ఆ గ్రంథాలయము [illegible] స్థాపింపబడి యుండెను. ఒక అల్మారీనిండా పుస్తకములు నిండియున్నవి. ఇప్పటికి ఎవ్విధమైన [illegible] [illegible] భాషాభిమానులై [illegible] ప్రయోజనము లేకపోయెను. [illegible] [illegible]

కరీం నగరము

(ఒక విలేఖరి)

అధికారులు

కరీంనగరము తేది ౧౧ —

సుబేదారు [illegible] సెలవు తీసుకొనినందున యిచ్చటి పుర్వం తాలూకాదారుగారైన మొహియొద్దీన్ [illegible] సుమరజ్వి, హెచ్. సి. యస్ గారు కొంతకాలము నుంచి ముస్సరము అవ్వలు తాలూకాదారుగా పనిచేయుచున్నారు. కాని ప్రస్తుతము ఔరంగాబాదు సూబేదారుగారు సెలవు తీసుకొనినందున అయింతెజాంలో వీరు యీపదవిపైన ముస్తఖిలు చేయబడుదురని వదంతిగా వున్నది. వీరు శాంతస్వభావులు తెలివితేటలు గలవారు. ఈపదవి వీరికే యిచ్చుట ప్రజలకు పరమానందకరమై సంతోషము కాగలదు.

ఉస్మానియాంధ్రభాషా నిలయము

ఇదివరలో యీ గ్రంథాలయమునకు ఆంధ్ర (దిన) పత్రికా, కృష్ణాపత్రిక, భారతి, గోల్కొండ, బొంబాయి క్రానికల్, రహ్బరు, ముషీర మొదలగు పత్రికలు వచ్చుచుండెడివి. కాని రెండు నెలలనుండి గోల్కొండ ముషీరుతప్ప యి [illegible]

తర [illegible] లేమియు [illegible] యింతవరకు [illegible] కాని [illegible] ప్రాయము [illegible] పది పన్నెండు సంవత్సరములనుండి యీ నిలయపు వార్షికోత్సవము జరుగుటలేదని యిదివరలో మీ పత్రికద్వారా తెలుపుకొని యున్నాను. దీనికి కారణము యీ నిలయాధ్యక్షుల [illegible] బైజవాడ [illegible] గ్రంథాలయమున [illegible] [illegible]

నిర్వాహకులు గ్రంథాలయ కార్య నిర్వాహక విషయము నాలోచింతురుగాక.

జర్మని మంత్రి ప్రకటనము

బెర్లిన్ . తా॥ [illegible] —

జర్మను [illegible] అనుచున్నారు. [illegible] ప్రభుత్వము [illegible] పెట్టుకొని పోవు చున్నారు.

[illegible] లోని జర్మని [illegible] ప్రధానామాత్యుడు [illegible] గారు స్పష్టముగ తెలియచేసిరట.

కోరియా దేశపు స్వాతంత్ర్య చరిత్ర

కోరియా దేశపు చరిత్రయందు 3 వ మార్చి ౧౯౧౯ దినము చిరస్మరణీయము. ఆదినము ముఖ్యపట్టణమగు సియోల్ నందు జపాను అధికారుల వ్యవస్థక్రిందట యొక సభ జరుగుచుండెను. వక్తలందరును రాజభక్తి పాశములను చెవులు గింగురుమన నట్టిచ్చుచుండిరి. పట్టణమందలి గొప్ప హరితాళము నలివేయించుటకు గాను విద్యార్థులకు పరీక్ష పట్ట ప్రదానములను యొనర్చి సంతుష్టుల చేయుచుండిరి. కార్య క్రమానంతరము మిఠాయీలను బహుమతుల నిప్పించుటకు కూడా నేర్పాటు జరిగియుండెను.

పదమూడు సంవత్సరముల వయస్సుగల యొక పిల్లవాడు తటాలున వుపన్యాస రంగమున కొచ్చెను. పట్టణమందంతటను యీ పిల్లవాని మేధాశక్తి చర్చయు ప్రబలియుండెను. అధికార వర్గమువారు బాలుడు రాజభక్తి నుపదేశించునని యుబ్బి తబ్బిబ్బగుచుండిరి. బాలుని ఉద్రేక పూరితమగు వుపన్యాసము ప్రారంభమయ్యెను. సభ్యులందరును అతని ధారాశక్తికిని, భావ ప్రకటనకును మెచ్చి ఆశ్చర్య చకితులైరి. ఉపన్యాస మధ్యమునందు కంఠధ్వనిని యెత్తెను. వెంటనే కనులనుండి అగ్ని కణములు రాలజొచ్చెను. పిరా వేళమున యీ బాలుడు తనహస్తము నెత్తి వక్షస్థలమున ధరించె ,,జపాను ప్రభుత్వపు ప్రతినిధులారా! వినుడు వినుడు నేనొకటే కష్టపడిగెదను. అది నాదేశ మాతృవిముక్తి యే!'' యని కోపోద్రేకముతో గూడుకొనిన మేఘ గంభీరధ్వనిని గావించెను. వెంటనే తోడిబాలు రందరును పుద్రేక పూరితులైరి. వారందరును నిలబడి రొమ్ములపై హస్తములను నిడుకొనిరి. అధికారు లందరును యేమి జరుగుచున్నదని యెరుంగక సంక్షోభితులైరి. ఉపన్యాస వేదికపైనున్న చిన్న బాలుడు తన యొడినుండి కోరియా దేశపు పతాకమును లేవనెత్తెను. ఆచటనున్న నాలుగు నూర విద్యార్థులు [illegible] పతాకముల నెత్తిరి. సభా భవనమంతయు ,,మాతా కోరియాకిజై'' అను ధ్వానములతో గర్జించెను. ఉపన్యాస వేదికపైనున్న యీ చిన్న బాలుడు, మాతృదేవుని మాకు [illegible] జపాను ప్రభుత్వ ప్రతినిధులను సవాలు చేయుచుండెను.

అధికారులు విద్యార్థుల కొసంగిన [illegible] లన్నియు ముక్కలు ముక్కలయ్యి భూమిపై [illegible] మిఠాయీలు [illegible] పట్టుకొనిన యుద్ధకారు [illegible] జేలు [illegible] తో వెలికి వెడలిరి. విద్యార్థుల [illegible] లందు పరీక్ష పట్టములకు బదులు, జాతీయ పతాకము రెపరెపలాడుచుండెను. జాతీయ గీతములచే ఆకాశమంతయు [illegible] చుండెను. ఎప్పటి [illegible] పూరింపులే!

ఇది కథాకాదు. కోరియా విద్యార్థు లందరికిని ఎదు రలు [illegible] నుండి బాయనున్న కాలము సమీపించినదని తెలియును. జపాను యుద్ధభటులందరు [illegible] లతో బడిపిల్లలపైబడిరి. నాలుగు నూరకన్న యెక్కువ బాలుర నిర్బంధము పాల్పడిరి. అంతకన్న యెక్కుడుమంది [illegible]. క్రీస్తవ మిషనరీల వైద్యాలయములనుండి వైద్యుల సహాయమున [illegible]. [illegible] కోరియా [illegible] తమ పసిబిడ్డలకు కలిగిన కష్టము [illegible] చుచుండిరి. [illegible].

బాలురందరు తమ శరీరములను [illegible] కొనిరి. జపాను [illegible] వారిని వస్త్రహీనులుగ జేసిరి. [illegible] ప్రముఖులు [illegible] మొదలగు పోలీసు [illegible] ప్రయత్నము [illegible] కొచ్చెను.

[illegible] పాశ్చాత్య [illegible] సామ్రాజ్య [illegible] కలిగిన [illegible]. ఇప్పుడు [illegible] గా మారిపోవుచున్న.

జపానీ [illegible] కోరియాను [illegible]. సర్వ [illegible] మానవత [illegible] కోరియా భూగోళము [illegible] మారిపబడి [illegible] సంవత్సర [illegible]. కోరియా [illegible] కలదు [illegible] పై [illegible].

[illegible] కోరియా ప్రకృతి సౌందర్యము [illegible] పుట్టినది [illegible] సమ ప్రదము [illegible] నలుసుగా [illegible] ఉత్తరమున హాయిజేరియా, మంచూరియా దేశములు [illegible] యున్నవి. తూర్పు ప్రక్కన జపాను దీవులు కండ్లపడుచుండును. కోరియా దేశపు చరిత్ర క్రీ॥ పూ॥ ౨౩౦౦ నుండి ప్రారంభమగుచున్నది. ఇచ్చటి ప్రజలయందు తమ దేశపు చరిత్రగాథను గూర్చి యొక విచిత్రపు ఇతిహాసమును చెప్పుకొనుచుందురు. పూర్వము స్వర్గమునుండి యొక దేవకన్య దిగివచ్చి రమణీయమైన యొక పర్వత ప్రదేశమును విడిచి ౧౫౦౦ సంవత్సరములు ప్రజా పరిపాలన మొనర్చెనట. పిమ్మట ఆమె స్వర్గమునకు వెడల ఆమె పుత్రుడు ప్రజా పరిపాలనము గావించెను ఆమె వచ్చినప్పుడు నుండియే యిచట మానవ యుత్పత్తి కలిగినదని వీరి విశ్వాసము. కాని చరిత్ర దృష్టాంతరముతో పరికించిన యెడల, చైనా దేశమందు క్రీ॥ పూ॥ ౧౧౦౦ స॥ మహ్రుద్రుడైన యొక రాజు పరిపాలించుచుండెననియు, అతని సజ్జనులగు తన యిరువురు ప్రధానులను బంపి కైస్తే యను ప్రధానిని కారాగృహ బద్ధునిజేసి చనిపోయిన పిమ్మట రెండవ రాజు కైస్తేని విడుదల గావించి గౌరవించె. అతని యచటనుండనొల్లక అయిదువేల ప్రజలను వెంటగొని కోరియాకు వచ్చి నివసించెనని తెలియుచున్నది.

కోరియా దేశపు యీ క్రొత్త రాజ్యము కోరియానులకు చీనా యొక్క నాగరికతను నేర్పెను. విద్యా వాణిజ్యములను వృద్ధి పొందించెను. కళలను పెంపొందించెను. కైస్తే సంతతియే కోర్యాయందు వేయి సంవత్సరముల వరకు రాజ్యమేలెను. పిమ్మట వివిధ వంశముల రాజ్యమునకు వచ్చెను. మాంచో, మాంగోలను జాతులుకూడకోరియనులపై యెత్తివచ్చెను. యీకీయనులు మిగుల సౌమ్యులు. యుద్ధము, అరాజకము వారికి బొత్తిగా గిట్టవు. క్రీ॥ ౭౮ నుండి ౧౯౧౦ వరకు రెండు రాజకీయ విప్లవములే వచ్చినవి ఇయ్యది వారి సౌమ్య హృదయమునకు ప్రబల నిదర్శనము.

జపాను సృష్టి కోరియా దేశపు మేలిమి భూమిపై యెటుల ప్రసరించినదనుటకు చిత్ర విచిత్రమైన గాథలు చెప్పబడు చున్నవి. ఎటులైనని, కోరియా దేశమునుండి యొక పండితుడు వెడలి జపానీయులకు విద్య గరిపెనట. అంతకు పూర్వము జపానీయులు నిరక్షరకుక్షులు వ్రాసె చదువుడు మొదలుకొని, భూగోళము, చరిత్ర, జ్యోతిష్యము, ఇతర శాస్త్రములన్నియును. జపానుకు కోరియాయే నేర్పినది. బౌద్ధ మతము కూడ కోరియానుండి యే జపానుకు వెడలినది.

౧౩. ౧౪ వ శతాబ్దముల యందు కోరియా మొగలీ రాజ్యము క్రిందికి వచ్చెను. చంగేజ్ జపాను దేశము నంతయును కొల్ల కొట్టిన పిదప అతని కొడుకు శాశ్వత సామ్రాజ్యమును స్థాపించెను, అంతటితో చీనా. జపానుల మిత్రభావము వసంగ చద్దవైరము ప్రాప్తించెను. చిర్లాఖాన్ జపానుపైకి దాడి వెడలెను. మొగుల రాజ్యము అస్తమించిన పిదప కోరియనులు స్వతంత్రరాజ్యము స్థాపించిరి. కాని జపాను విదేశపు వాడులు కోరియాకు సంక్రాప్తించెను క్రీ. శ. ౧౫౯౨ నందు మూడు లక్షల జపాను సైన్యము కోరియా నాక్రమించి ముఖ్య నగరముల నన్నిటిని ధ్వంస మొనర్చెను. కోరియనుల ప్రాణ కూల్యము నిష్ఫలమయ్యెను. చీనా ప్రయింటగ [illegible] తన సహాయము కోరియా కొసంగెను.

అయినను జపానీయుల పలాయన మగుమనే కోరియా దేశమునంతయును అగ్నిపాలొనర్చి నాశన మొనర్చిరి. ముప్పది లక్షలకన్న నెక్కుడు ప్రజాక్షత పాతను పాల్పడెను. అందు ౨౦ లక్షల స్త్రీ బాలవృద్ధులే గలరు.

కోరియా చరిత్రయందు [illegible] మిగుల [illegible] నది. [illegible] పిమ్మట కోరియా [illegible] పోయెను. కావున యీన చైనా [illegible] క్రింద కేగెను. పిమ్మట [illegible] సంవత్సరముల వరకు జపానుకు కోరియాకు [illegible]. ౧౮౭౬ సంవత్సరమున [illegible] జపానీయులు కోరియా ప్రవేశించిరి. కోరియాను [illegible] వారిలో కొందరిని హత్యగావించిరి. [illegible] జపాను. లక్షల సైన్యములో కోరియాను [illegible] పట్టణములను ఆక్రమించెను. జపాను అప్పుడే ఆ [illegible] కోరియా దేశపు శాశ్వత స్వాతంత్ర్యమును అంగీకరించెను. కోరియానుండి చీనా బలమును [illegible] జపాను [illegible]. చీనాను ఆకాలమున [illegible] జపాను [illegible].

౧౯౦౪-౫ సం॥ కోరియా ఇంగ్లాండు మెరికోలలో వ్యాపారపు యొడంబడికల చేసికొనియెను. విదేశీయులు కోరియా [illegible]. కొంతకాలము పిదప కోరియాలో [illegible] విదేశీయుల [illegible] జపానీయులను [illegible]. [illegible] కోరియా [illegible] పదివేల సైన్యమును కోరియా సహాయమునకు తోలించెను. కాని కోరియా [illegible] యుద్ధమునకు [illegible] నాలుగు లక్షల [illegible] జపానుకు [illegible]. కొంత కాలము పిమ్మట జపాను మరల కోరియాను [illegible] చినా [illegible] కోరియా [illegible]. కావున జపానులు [illegible] కోరియానుండి విదేశీ సైన్యములు వెలుపలికి [illegible] జపాను చైనా నొప్పించెను ఇరుదేశముల సైన్యములును మరల్చబడెను ఇంతలో కోరియా దేశ [illegible] విదేశీయుల [illegible] తోంగా "హాక్స్'' అనే యొక విప్లవ సంఘమును రహస్యముగా స్థాపించెను జపా నద్రిగహించి ఆ విప్లవ సంఘమునకు మందుగుండు మొదలగు ఆయుధ సామగ్రి [illegible] నందజేసెను. దానితో వారు చీనా [illegible] మొదలగు విదేశీయుల నందరిని చంపు మొదలిడిరి. జపాను వారీ విప్లవ సంఘమునకు కోరియా నందు ఆ రాజకీయ వృద్ధి పొందిటకే కావలయునని ఆయుధసేవ నర్పెను. చీనా విధిలేక తన పుత్రుల రక్షించుటకు కోరియా విప్లవమును అణచుటకు అచటి రాజునకు సహాయ మొసంగెను. జపానిదే తరుణమని తన పదివేల సైన్యమును కోరియా కంపించెను. ఈ పదివేల సైన్యమే కోరియా స్వాతంత్ర్యమును యెల్లప్పటికైనా నాశన మొనర్చినదని జ్ఞప్తి యుంచుకొన వలయును.

సంపూర్ణానందుగారి నిరశనవ్రతము

రెండవసారి తిరిగి ప్రారంభింపబడలేదు

రాయ్ బెరలీ జెయిలులో మే 17 తారీఖున కాంగ్రెస్ ప్రముఖుడగు సంపూర్ణానందుగారు రెండవసారి నిరశన వ్రతము ప్రారంభించెనని ఒక కాశీపత్రికలో ప్రచురింపబడెను. కాని 16 వ తారీఖున జిల్లా మేజిస్ట్రేటు చెరసాలకు వచ్చి చూచిపోయిన తరువాత తిరిగి రెండవసారి సంపూర్ణానందుగారు నిరశనవ్రతము ప్రారంభింపలేదని నమ్మకముగా తెలియుచున్నది.

దెబ్బలుతినిన హిందువు మరణించుట

బొంబాయి జూన్:—

నిన్న మజనపూరులో మహమ్మదీయునిచే పొడువబడిన హిందువు శ్యాయాజీహన్సరాజ్ గారు నేడుఉదయము జె-జె. ఆసుపత్రిలో మరణించెను.

జ్యోతిష్యము

జ్యోతిష్ శాస్త్ర పండిట్, మెడలిష్టు

పి. వెంకటరంగంగుప్త విద్వత్ భేరి

రామచంద్రపుర అగ్రహారం; గుంటూరు

(మద్రాసు ప్రసిడెన్సీ. M. & S. M. Ry.)

1. సమస్తమయిన సరుకులకు ౨౦ సంవత్సరములకు ముందుగనచ్చు ధరలను యిప్పుడే తెలుపువారు బొంబాయి బ్రోచి కాటన్. లండన్ యెక్స్చేంజి. సరుకులు బేళ్ళు వెండి. బంగారం, వేరుశనగపప్పు. చనుబాలు, పసుపు, కందులు, ప్రత్తి నూవులు, కుసుమలు, గడ్డినూవులు, నెయ్యి, ధాన్యము, బియ్యము. మిర్చి, నూలుబేళ్ళు, రంగుపీపాలు. రంగుడబ్బాలు. మరియు సమస్తమైన సరుకులకు 12 సంవత్సరములకు ముందు వచ్చు ధరలను యిప్పుడే తెలుపబడును.

2. మరియు 12 మాసములలోపల యేయే తేదీలయందు యేయే గ్రామములలో వర్షము కురియునది యిప్పుడే తెలుపబడును.

3. స్పెక్యులేషనులు; మాగాణిభూములు, యిండ్లు మొదలగు, యీతేదినుంచి ఇరవై సంవత్సరములలోగా యెప్పుడు గిరాకియగునది. యిప్పుడే తెలుపబడును.

4. జాతకములు వ్రాయబడును. జాతకములు పరిశీలింపబడును. మాకడ్డ ఇరవై సంవత్సరముల పాత పంచాంగములు హాజరుగా యున్నవి.

5. వ్యాపార లాభమును పొందదలచిన వారును మీ జాతక విషయమై మీ సందేహమును నివారణ చేసుకోదలంచిన వారును, నాలుగు అణాల బిళ్ళలు మా కడకుపంపి మీ గ్రామం, పోష్టు, తాలూకా, జిల్లా, ఫైలుర్ నే, విపులముగా వ్రాయించినవారికి నా కరపత్రము పంపబడును. వ్యాపార విషయములను జాతక విషయములను చెప్పబడును. సైజాం వారు అంగ్రీజీ స్టాంపులు పంపవలయును.

6. వ్యాపారమునందు హెచ్చు ధనమును సంపాదించ దలంచినవారు మాతో స్వయముగా కలసి మాట్లాడవలయును.

ప్రస్తుతము హెచ్చు గిరాకీయగు సరుకులు కొన్ని యున్నవి.

ప్రకటన

యం. ఆర్. సిద్ధరామయ్య యస్. ఆర్. హెచ్.యస్ (లండన్) హార్టికల్చరల్ సర్వేఆఫీసరు సుబా నిజాము వ్యవసాయశాఖ హైద్రాబాదు [దక్కను]

౧౫ తేది జూన్ (అమర్దాదు) హైద్రాబాదులో ఫలముల పరీక్షముగిసిన తర్వాత [illegible] రేసిడెన్సీరోడు, హెడ్ పోలీసుస్టేషన్ నద్ద పాయినియరుహార్టికల్చర్ వ్యాపారమును మరల ప్రారంభించి, తోటపనుల నిమిత్తమై యితరులిచ్చు సలహాలను పొందుచు, ప్రకృతి అలంకారమునకు తగిన తోటలు నిర్మించుచు, బాగుగా పరిశీలించి నటువంటి కూరగాయలు, పుష్పముల విత్తనము, మొలకలు మొదలగువాటితో నుండు క్యాటలాగును నుచితముగ పొందవచ్చును. [illegible] ౧౫ తేది

ఎంపైరు ఆఫ్ ఇండియ లైఫు అస్యూరెన్సు కంపెనీ లిమిటెడు

స్థాపితము ౧౮౯౭ వ సం

బోనసు సంవత్సరము **బోనసు సంవత్సరము**

ఎంపైరు లోని పాలసీ వలన చాల లాభముగలదు. స్వల్ప ప్రీమియములు, ఆర్థికస్థితి బాగుగనున్నది
క్రొత్త "కుటుంబ రక్షణార్థపు" పాలిసీ యీ కంపెనీనుండి యేర్పాటుఅయినది దానివలనలాభ మేమన
అ—నిర్ణీత కాలములోపల మరణము సంభవించిన

౧. తక్షణమే అట్టివారి వింతతువుకుగాని, కొడుకులేక భార్యం ముఖ్యానికిగాని భీమాఅయిన మొత్తములో నాలుగ భాగమున్న జమాఅయిన బోనసున్న యియ్యబడును.

౨. ప్రతి సంవత్సరము గ్యారంటీ అయిన ఆదాయము లెక్కన నిర్ణీతకాలమునకు గాను ప్రతి మాసమున్న కొంతకొంత యియ్యబడును.

౩. నిర్ణయకాలము దాటినతర్వాత నికర మొత్తము ఇచ్చివేయబడును.

లేక

(ఇ) నిర్ణీతకాలము తర్వాత మరణము సంభవించిన భీమాఅయిన మొత్తమున్న జమాఅయిన బోనసున్న చెల్లింపబడును.

కావలసినవారు మాకుదరఖాస్తు పంపిన దీని సంబంధమగు లఘుపుస్తకము ఉచితముగా పంపబడును

హెడ్ ఆఫీసు	అల్లమ్ బహాదూర్
ఎంపైర్ ఆఫ్ ఇండియా బిల్డింగు	అండ్ కో
బొంబాయి	మే నే జ ర్సు

స్వదేశీ స్టేషనరీ కావలయునా

[illegible] స్వదేశీ [illegible] ప్రింటింగు [illegible] మొదలగునవి మావద్ద [illegible] దొరకును, [illegible] ఇంగ్లీషులో [illegible]

ది దక్కన్ కమ్మర్షియల్ కో
(స్వదేశీ స్టేషనరీ డీలర్సు)
కాచిగూడ, హైదరాబాదు.

కొలంబియన్ ప్రెస్

మావద్ద కొలంబియా ప్రెస్ [illegible] యమ్మ నకు సిద్ధముగానున్నది. మంచి స్థితిలో నున్నది. చిన్నముద్రాక్షరముల కుపయోగపడును. కావలసి యున్నచో వివరములకై దిగువ వారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండపత్రిక
౧౮౮౮ త్రూపుబజారు
హైదరాబాదు

REG No N 45

RegNo.M.2185

గోలకొండ పత్రిక

త్రూపుబజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

రు. ౭—౦—౦

అర్ధ ,, ౩—౧—౦

ఒక పత్రిక ౦—౧—౪

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad and Edited by K. Balakrishna Redd.